# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 192 | మంగళవారం 08-07-2025 | పేజీలు : 12 | వెల-3




## జగన్ పర్యటనకు 500 మందికే అనుమతి

హెలిప్యాడ్ వద్దకు 30 మంది మాత్రమే రావాలి

రోడ్‌షోలు, సభలకు అనుమతి లేదు

గత సంఘటనల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు

చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ స్పష్టీకరణ

చిత్తూరు జిల్లాలోని బంగారుపాళ్యం మండలం మార్కెట్‌యార్డులో రైతులను కలిసేందుకు బుధవారం వస్తున్నమాజీ సీఎం జగన్‌కు భద్రత ద ృష్ట్యా షరతులతో కూడిన అనుమతి ఇచ్చినట్లు ఎస్పీ మణికంఠ తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు, ఇతర జిల్లాల్లో జరిగిన కొన్ని సంఘటనల ద ృష్ట్యా.. రైతులతో ముఖాముఖికి 500 మంది వచ్చేందుకు అనుమతి ఇచ్చామన్నారు. హెలిప్యాడ్ వద్ద 30 మందికి మాత్రమే పర్మిషన్ ఇస్తామన్నారు.



## టెక్‌తో నేరగాళ్లకు చెక్

ఆధునిక సాంకేతికసాయంతో నేరగాళ్లకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రాన్ని నేరరహితంగా మార్చాలన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష‘ంగా ఉపయోగించాలని... ఈ విషయంలో దేశానికే మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. సోమవారం అమరావతిలోని సచివాలయంలో రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సీసీ కెమెరాల సాయంతో నిరంతర నిఘా పెట్టి నేరాలను అదుపు చేయాలని చెప్పారు. దీనికోసం ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజీని కూడా తీసుకోవాలని... దీనికి అనుగుణంగా నిబంధనలు మార్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరస్థుల ఆచూకీ కోసం ప్రైవేటు వ్యక్తులు, సంస్థల సీసీటీవీ ఫుటేజీని పోలీసు విభాగం వినియోగించుకునేలా ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సీసీ కెమెరాల నిరంతర నిఘాతో శాంతిభద్రతల పర్యవేక్షణ సులువవుతుందని పేర్కొన్నారు.

- విస్తృతంగా సీసీ కెమెరాల వినియోగం
- క్రైమ్ హాట్‌స్పాట్‌ల వద్ద అమర్చండి
- ప్రైవేటు సీసీ కెమెరాలతోనూ పోలీసింగ్
- అవసరమైతే నిబంధనలు మార్చండి
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- క్వాంటమ్‌పై అధ్యయనానికి ఐటీ శాఖకు ఆదేశం
- నేడు బెంగళూరుకు లోకేశ్.. ఐటీ ప్రతినిధులతో భేటీ

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీ బిజీ..

ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ తో కీలక భేటీ

తెలంగాణలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీ ఏర్పాటుపై చర్చ






## భారీ కుంభకోణం

## రూ.788 కోట్లు.. ఏమయ్యాయి!

- మొండిబాకీల బెంగ
- రూ.600 కోట్ల బకాయిలు
- రుణ డాక్యుమెంట్లు బోగస్
- అక్రమాలకు సహకారం
- గాలికొదిలేస్తున్న అధికారులు
- అప్పులు రూ.4250 కోట్లు
- వార్షిక వడ్డీ రూ.250 కోట్లు
- సొసైటీల కంప్యూటరీకరణ

## నెల్లూరు రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...



- నెల్లూరులోని ప్రఖ్యాత బారాషహీద్ దర్గాను సందర్శించిన మంత్రి నారా లోకేశ్
- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి
- దర్గాలోని 12 మంది అమరవీరుల సమాధులపై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు
- స్వర్ణాల చెరువులో 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించిన లోకేశ్
- పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడి
- ఆర్థిక ఇబ్బందులున్నా ఈ వేడుకకు ప్రాధాన్యం ఇచ్చామని స్పష్టం

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నెల్లూరులో జరిగిన ప్రఖ్యాత రొట్టెల పండుగలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకల కోసం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని ఆయన ఈ సందరరేగా వెల్లడించారు. సోమవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాను లోకేశ్ సందర్శించారు. అక్కడ ఆయనకు ముస్లిం మత పెద్దలు ఘనంగా స్వాగతం పలికి, గలఫ్‌తో సత్కరించారు. అనంతరం, మహ్మద్ ప్రవక్త అనుచరులైన 12 మంది అమరవీరుల చిహ్నాలపై ఆయన చాదర్‌ను కప్పి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత, పండుగలో ప్రధాన ఘట్టమైన రొట్టెల మార్పిడి కార్యక్రమంలో భాగంగా లోకేశ్ స్వరా?ల చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ భక్తులతో కలిసి 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# టెక్‌తో నేరగాళ్లకు చెక్

క్రైమ్ హాట్ స్పాట్లపై సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా పెట్టాలని సీఎం ఆదేశించారు. నిఘా పటిష్ఠంగా ఉందని తెలిస్తే నేరస్థులు భయపడతారని చెప్పారు. పోలీసు వ్యవస్థకు సహకరించని వ్యక్తులపట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్లలో ప్రజా భద్రత కోసం, నేరాల కట్టడికి, దర్యాప్తు నిమిత్తం, శాంతిభద్రతల పర్యవేక్షణకు పెద్దసంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింపజేయాలని అన్నారు. బహిరంగ కూడళ్లలో సీసీ కెమెరాలను పోలీసు విభాగం ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా ఆరా తీశారు. ప్రభుత్వ రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. రెవెన్యూ రికార్డులను కూడా ప్రక్షాళన చేసేందుకు నూతన సాంకేతికతను వినియోగించాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నింటికీ సంబంధించిన సమాచారం కూడా టెక్నాలజీ సాయంతో భద్రపరిచే చర్యలు చేపట్టాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలన్నీ ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో పిడుగులు పడే ప్రాంతాల్లో ప్రాణాలు కాపాడేలా ముందస్తు సమాచారం అందించాలని, అక్కడ సైరన్ మోగించాలని సూచించారు. రిజర్వాయర్లను పూర్తి సామర్థ్యంతో నింపాలని చెప్పారు. పీ4ను వినియోగించుకుంటూ 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి పనిచేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ శాఖ తమ దగ్గరున్న లబ్ధిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎసతో సమన్వయం చేసుకోవాలన్నారు.

**క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సమగ్ర అధ్యయనం**

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సమగ్ర అధ్యయనం చేయాలని, ఇప్పుడున్న ఈ తరహా కంప్యూటర్ల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు వాటిని తయారు చేస్తున్న సంస్థలను పరిశీలించాలని ఇనార్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై ఆ శాఖ అధికారులతో సీఎం సమీక్షను నిర్వహించారు. గతనెల 30న జరిగిన క్వాంటమ్ కంప్యూటింగ్ వర్క్‌షాపులో చేసిన తీర్మానాలను అమలు చేయడంపైనా సమీక్షించారు. ఈ తీర్మానాల మేరకు జనవరి ఒకటిన అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని ప్రారంభించడంపై బుధవారం జరిగే క్యాబినెట్ భేటీలో ప్రతిపాదనలు పెట్టి ఆమోదం పొందనున్నారు. కాగా, క్వాంటమ్‌పై అధ్యయనానికి.. మంగళవారం బెంగళూరులో సుమారు 12 ప్రఖ్యాత ఐటీ కంపెనీల ప్రతినిధులతోఐటీ శాఖ మంత్రి లోకేశ్, కార్యదర్శి కాటమనేని భాస్కర్ భేటీ కానున్నారు.

**14న ఢిల్లీకి సీఎం చంద్రబాబు** ముఖ్యమంత్రి చంద్రబాబు 14 సాయంత్రం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. మూడు రోజులపాటు సాగే ఈ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతోపాటు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలవనున్నారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు వివాదంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రితో సీఎం చర్చించే అవకాశం ఉంది.

## జగన్ పర్యటనకు500 మందికే అనుమతి

జగన్ పర్యటన ముగిసేవరకు ఎలాంటి రోడ్‌షోలు, బహిరంగ సభలకు అనుమతి లేదని స్పష్టంచేశారు. సోమవారం చిత్తూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే మార్కెట్ యార్డు, హెలిప్యాడ్ ప్రాంతం, రూట్ మ్యాప్, ట్రాఫిక్ తదితర అంశాలను పరిశీలించామన్నారు. హెలిప్యాడ్ చుట్టూ డబుల్ లేయర్ బారికేడ్లను ఏర్పాటు చేసుకోవాలని, పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి ముందుజాగ్రత్త చర్యగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వైసీపీ నేతలకు సూచించామన్నారు.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీ బిజీ..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివ ృద్ధికి సంబంధించిన పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆయన బాలీవుడ్ ప్రముఖ నటుడు అజయ్ దేవగణ్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రంలో రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్రీక ృతం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలోని తన నివాసంలో అజయ్ దేవగణ్ తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. ఈ ఫిల్మ్ సిటీలో ఏఐ (%ూ×%) టెక్నాలజీతో కూడిన వీఎఫ్ఎక్స్ (%ఎఖీశ%), స్మార్ట్ స్టూడియోలు ఏర్పాటు చేయాలని, అలాగే ఒక ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌ను కూడా స్థాపించాలని అజయ్ దేవగణ్ ప్రతిపాదనలు అందజేశారు. భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి రేవంత్ భేటీ అయ్యారు. హైదరాబాద్ కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే అంశం వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో క్రీడల అభివ ృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ యూనివర్సిటీ దోహదపడుతుందని భావిస్తున్నారు.

# భారీ కుంభకోణం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబం ధించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) రానురాను తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. బోగస్ రుణాలు.. ఆర్థిక అవకతవకలు డీసీసీబీకి తలనొప్పిగా మారాయి. బ్యాంకును ఆర్థికంగా పటిష్టంగా ఉంచడంలో కీలకపాత్ర వహించా ల్సి న సొసైటీలు అనేక అక్రమాలకు అడ్డాగా మారుతున్నాయి.బ్యాంకు సొమ్ములను దిగమిం గే అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నాయి. దీంతో డీసీసీబీ సొమ్ము చాలా వరకు దొం గల పాలవుతోంది.అప్పుల రూపంలో ఇచ్చిన సొమ్ము వెనక్కు తిరిగి రావడం కలగానే మారుతోంది. ఇప్పటి వరకూ రూ.788 కోట్లు వస్తాయో రావో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ మొత్తంలో 23 కుంభకోణాలకు సంబంధించిన రూ.188 కోట్ల అవినీతి జరగ్గా.. వీటికి అనుసంధానంగా రూ.600 కోట్ల రుణాలు వసూలు కాకుంగా గుదిబండలా మారాయి. అయితే ఇందులో వసూలు చేద్దామన్నా అసలు తీసుకున్న రుణ గ్రహీతలెవరో తెలియనంతగా దొంగ రుణాలు జారీచేసేశారు. ఈ తరహా అక్రమాలకు చెక్ పెట్టడం కోసం తాజాగా డీసీసీబీ పరిధిలోని అన్ని సొసైటీల రికార్డులను రూ.5.21 కోట్లతో డిజిటల్ విధానంలో ఆధునికీకరించారు.

**ఉమ్మడి జిల్లాలో 298 సొసైటీలు** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో కాకి నాడలో డీసీసీబీ ఉంది. దీని కింద కాకినాడ జిల్లాలో 72 సొసైటీలు, తూర్పుగోదావరి జిల్లా లో 49, కోనసీమ జిల్లాలో 166, అల్లూరి జిల్లాలో 11 కలిపి మొత్తం 298 సొసైటీలు ఉన్నాయి. వీటి ద్వారా రైతులకు కావాల్సిన రకరకాల పం ట రుణాలందిస్తారు. ఇప్పటి వరకు కేవలం కాగితాల ఆధారంగానే సొసైటీ రుణాలు జారీ చేసేవారు. ఈ క్రమంలో అనేక కుంభకోణాలు చోటుచేసుకున్నాయి. అనేక జిల్లాల్లో డీసీ సీబీల ఎన్‌పీఏలు రూ.150 కోట్ల వరకే ఉంటే ఉమ్మడి జిల్లా డీసీసీబీకి మాత్రం రూ.788 కోట్ల వరకు ఉండడంతో ఏ స్థాయిలో డీసీసీబీని అక్ర మార్కులు పిండేశారో అర్థం చేసుకోవచ్చు. ఈ మొండిబాకీలు ఎప్పటికీ రావనే ఆలోచనతో అధికారులు ఆశలు వదిలేసుకున్నారు.

**23 కుంభకోణాలు..** డీసీసీబీ ద్వారా జారీ చేసే రుణాల్లో అసలు రైతులకు ప్రయోజనం చేకూరేది పిసరంత.. కొందరు నేతలు, అక్రమార్కులకు డీసీసీబీ బం గారుబాతులా మారింది. తమ పలుకుబడి, అధికారాలతో అనేక మంది నేతలు డీసీసీబీ రుణాలను బోగస్ వ్యక్తులకు ఇప్పించి వాటిని స్వాహా చేసేశారు. ఇప్పటి వరకు 23 రకాల కుంభకోణాలు జరగ్గా అందులో కాకినాడ జిల్లా లోని కిర్లంపూడి, ఏలేశ్వరం సహకార సొసైటీల పరిధిలోని స్కాంలే రూ.150 కోట్ల వరకు ఉన్నాయి.కిర్లంపూడి సొసైటీలో అవినీతే రూ.104 కోట్లు. సొసైటీ అధికారులు కొందరు అక్రమా ర్కులతో కుమ్మక్కై రుణాలు జారీ చేసి డబ్బు నొక్కేశారు. అటు ఏలేశ్వరం సొసైటీకి సంబం? ధించి రూ.46 కోట్ల అవినీతి జరిగింది. జగ్గం పేట,గండేపల్లి సొసైటీల్లోను ఇదే తీరు. కోన సీమ జిల్లా అల్లవరం మండలం డి.రావుల పా లెం, మల్కిపురం మండలం లక్కవరం, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరం గపట్నం, సీతానగరం మండలం వెదుళ్లపల్లి, తాళ్లపూడి మండలం రాగోలపల్లి తదితర సొసై టీల్లోను అవకతవకలు జరిగాయి. ఈ అవినీతి కారణంగా రూ.600 కోట్లు నిరర్ధక ఆస్తులుగా మారినట్టు అధికారులు ఇటీవల గుర్తించారు. కుంభకోణాలకు తోడు ఆయా ప్రాంతాల్లో రైతుల పేరుతో జారీ చేసిన రుణాలు బోగస్‌గా ఉన్నట్టు గుర్తించారు. రికార్డుల్లో ఉన్న పేర్ల ఆధారంగా రికవరీకి ప్రయత్నిస్తుంటే అసలు ఆ పేరుతో ఉన్న రైతులే లేరు. దీంతో ఇప్పుడు ఏంచేయాలో అధికారులకు అర్థం కావడం లేదు. మొత్తం రూ.788 కోట్లు నిరర్థకంగా మారడంతో అసలు అవి వస్తాయన్న నమ్మకం కూడా డీసీసీబీ అధి కారులకు సడలిపోయింది. రూ.188 కోట్ల అవి నీతికి సంబంధించి డబ్బులు మొక్కేసిన వారిని గుర్తించి ఆస్తుల రికవరీకి ప్రయత్నిస్తుంటే చాలా మంది న్యాయస్థానాలను ఆశ్రయించి స్టేలు తేవడంతో అధికారులు మొండి బాకీల జోలికి వెళ్లడం లేదు. దీంతో డీసీసీబీ ప్రస్తుతం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది.

**ఇకనైనా ఒడ్డున పడేనా..** ఉమ్మడి జిల్లా డీసీసీబీ పరిధిలో 298 సొసై టీలు ఉన్నాయి. ఇప్పటికీ పాతపద్ధతిలోనే పుస్త కాలపై లావాదేవీలు సాగుతున్నాయి. దీంతో బోగస్ రుణాల జారీ,నిధుల దుర్వినియోగం భారీగా ఉంటోంది. తద్వారా అనేక అక్రమాలకు తావిస్తోంది.ఈ నేపథ్యంలో సొసైటీల రికార్డు ల ను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేశారు. ఒక్కో సొసైటీకి రూ.1.75 లక్షల చొప్పున రూ.5.21 కోట్ల తో ఆధునీకీకరించారు.ప్రతి లావా దేవీ కంప్యూ టరీకరణ జరిగేలా చేశారు. దీంతో అక్రమాలకు ఏ మేరకు అడ్డుకట్టపడుతుందో చూడాలి.

**అప్పుల కుప్ప...** రాష్ట్రంలోనే ఉమ్మడి జిల్లాలో వ్యసాయ రుణా లు అధికంగా ఇవ్వడంలో ఒకప్పుడు డీసీసీబీకి పేరు.కానీ ఇప్పుడు బోగస్ రుణాలు, మొండిబాకీలతో అష్టకష్టాలు పడుతోంది. ఇచ్చిన రుణాల వసూళ్లలో అలసత్వంతో బ్యాంకు మనుగడే కష్టంగా మారింది. ఇటీవల గుర్తించిన లెక్కల ప్రకారం డీసీసీబీకి మొత్తం అప్పులు రూ.4250 కోట్లుగా తేలాయి. వీటికి సంబంధించి ఏటా వడ్డీని డీసీసీబీ రూ.250 కోట్లు చెల్లిస్తుం దంటే పరిస్థితి ఏ విధంగా దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. **రాగోలపల్లి సొసైటీపై ఫిర్యాదు** తాళ్లపూడి, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం రాగోల పల్లి సొసైటీ పరిధిలోని పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. సొసైటీలో తమకు ఎటువంటి బకాయిలు లేనప్పటికీ తమ పేరుమీ బాకీలు ఉన్నట్టుగా చూపుతున్నారని పలువురు సోమవారం కలెక్టర్ ప్రశాంతి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితను కలిసి సోమవారం ఫిర్యాదు చేశారు. సొసైటీలో ఖాతాదారులైన ఖండవల్లి మాణిక్యం, కాకర్ల మంగాయమ్మ, ఈరోతు లక్ష్మి తదితరులు రాజమహేంద్రవరం కలెక్టరు కార్యా లయంలో ఫిర్యాదు చేశారు.అవకతవకలపై పూర్తి విచారణ జరపాలని కోరినట్టు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సూపర్ సిక్స్ హామీల అమలు మోసాన్ని ప్రజలకు వివరించాలి**

**వైకాపా విశృతస్థాయి సమావేశంలో పాల్గొన్న**

**జిల్లా అధ్యక్షులు కాటసాని, జిల్లా పరిశీలకులు కల్పలతా రెడ్డి,**

**చంద్రబాబు నాయుడు అబద్ధాల పెద్దమనిషి లి లిమాజీ ఎమ్మెల్యే గంగుల నాని**




**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7 , పల్లె వెలుగు** అధికారంలోకి ఏడాది కాలం పూర్తయినప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిశీలకులు కల్ప లతా రెడ్డి లు అన్నారు. పట్టణంలోని స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం వైకాపా రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మండలాల నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిశీలకులు కల్ప లతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి లు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను గ్యారంటీగా అమలు చేస్తామని కూటమి నాయకులు చెప్పారని తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు. ప్రతి గడపకు వెళ్లి అధికారంలో ఉన్నప్పుడు వైకాపా ప్రభుత్వం ప్రతి ఇంటికి ఇచ్చిన సంక్షేమం అదేవిధంగా కూటమి ఇచ్చిన సంక్షేమాలు రెండింటి మధ్య వ్యత్యాసాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన మోసానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జిల్లా పరిశీలకులు కల్ప లతా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న నష్టాన్ని వివరించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా రైతు భరోసా, ప్రతి మహిళకు నెలకు 1500, నిరుద్యోగులకు మ ృతి మూడు వేల రూపాయలు అమలు చేస్తామని చెప్పడం జరిగిందని అవి ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. ప్రతి సెక్టార్కు హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి అడిగితే అన్ని చేశామని మరిన్ని అబద్ధాలు చెబుతున్నారన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని పిలుపునిచ్చారు. తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, డాక్టర్ శీలం సురేంద్రనాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, శివనాగిరెడ్డి, చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 7పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఏమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ నాయుడు ఆదేశాల మేరకు సోమవారం నాడు ఆళ్లగడ్డ మండలం కోటకందుకూర్ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 198 బూత్ పరిధిలో డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనులు సంక్షేమ సాధించిన ప్రగతి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ అర్లపెద్దసూబయ్య, నన్నేబైగరిజిలాన్,దాసరి ఆది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పనితీరు భేష్ అంటున్న ప్రజలు




**ఆళ్లగడ్డప్రతినిధి జులై 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ రామ్ నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నాడు ఆళ్లగడ్డ పట్టణలోని 152 వ బూత్ ఇన్చార్జి విజయభాస్కర్ యాదవ్ ఇంచార్జ్ రవికుమార్,ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. పట్టణలోని మల్లికార్జున శాస్త్రి వీధి రామయ్య డాక్టర్ వీధి చాందివీధి డోర్ టు డోర్ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనులు సంక్షేమం సాధించిన ప్రగతి గురించి ప్రజలు వివరిస్తూ ముందుకెళ్లామని ప్రజల్లో అమ్మఒడి వచ్చిన సందర్భముగా చాలా సంతోషంగా మన ఎమ్మెల్యే కు క ృతజ్ఞతలు తెలిపినట్లు సుపరిపాలన ఎలా ఉంది అని అడగగా చాలా చాలా బాగుంది అని సంత ృప్తి వ్యక్తం చేశారన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో రాకేష్ రెడ్డినీ అరెస్ట్ చేసిన పోలీసులు



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 7 :** ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బయల్దేరిన రాకేష్ రెడ్డిని, పోలీసులు పోలీస్ యాక్ట్‌ను సాకుగా చూపుతూ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో అడ్డుకొని అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్ట్‌పై రాకేష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో అప్రకటిత ఎమర్జెన్సీ విధించినట్టుగా అధికారులు ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పై అక్రమ అరెస్టులు, నిర్బంధాలు జరగడం అత్యంత దురద ృష్టకరం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి నియంత ృత్వ చర్యలకు స్థానం లేదు. ములుగు జిల్లాలో ప్రభుత్వ వేధింపులు, భౌతిక దాడులు, అక్రమ కేసుల దారుణంగా పెరిగిపోయింది. ప్రశ్నించే గొంతులను భయపెట్టి మౌనమైతేగాని విడిచి పెట్టడం లేదు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకల పై ప్రశ్నించిన యువకుడు చుక్కా రమేష్ పై అక్రమ కేసులు బనాయించి, చివరకు అతన్ని ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకెళ్లారు. బాపు శాంతిని, భీమ్ రాజ్యాంగాన్ని వ్యాఖ్యానిస్తూ సభలు పెట్టే కాంగ్రెస్ నేతలు, ఆ విలువలను మాత్రం పాటించడం లేదు. జూలై 4 నుంచి 31 వరకు రాష్ట్రంలో పోలీస్ యాక్ట్ అమలు పరచడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ నిరసనల్ని అణిచివేయాలనే కుట్ర చూస్తోంది. ములుగు జిల్లాలో గిరిజన నేత అయిన మంత్రి సీతక్క నాయకత్వంలోనే ఈ దాడులు, నిర్బంధాలు జరగడం దుర్మార్గం. తల్లిగా ఉండాల్సిన ఆమె తనే తన ప్రజల గొంతుకలను నలిపేస్తున్నట్టు వ్యవహరిస్తోంది. ములుగు ప్రజల అండతో మంత్రి అయిన సీతక్క, ఇప్పుడు అదే ప్రజల పై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. చుక్కారమేష్ కుటుంబాన్ని పరామర్శించని మంత్రి సీతక్క మానవత్వాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ఖాతరు చేయకుండా, పోలీసు శక్తిని దుర్వినియోగం చేయడం తగదు. అక్రమ ఇసుక దందాకు అనుమతులు ఉండగా, ప్రజల కోసం పోరాడే నాయకులకు మాత్రం అణచివేత చర్యలు తీసుకుంటున్నారన్నది తేల్చాలి అని అన్నారు. ఈ వ్యాఖ్యలతో ములుగు జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఆగ్రహం నెలకొంది. ప్రజాస్వామ్యాన్ని హానికరంగా నొక్కేసే ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టేందుకు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించనుంది అని తెలిపారు.

## పట్టణంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రాయలసీమ రైతులంటే సి ఎం చంద్రబాబు కు ఎంతో ప్రేమ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7, పల్లె వెలుగు** రాయలసీమ రైతులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఎంతో ప్రేమ అని, అందుకో శ్రీశైలం వచ్చి గేట్లు ఎత్తనున్నారని, ఆళ్లగడ్డ తాలూకా రైతులందరి తరుపున సి ఎం కు క ృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఆచారి కాలనీలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ డోర్ టు డోర్ తిరిగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని కూటమి ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనుల గురించి వివరిస్తుంటే మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే ఆచారి కాలనీలో రోడ్ల సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు, విద్యుత్ స్తంభాల సమస్యలు ఉన్నాయని మా ద ృష్టికి తీసుకొనిరావడం జరిగిందని, అన్ని సమస్యలు కచ్చితంగా నెరవేర్చడం జరుగుతుందని ఆమె కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ హుసేన్ బాషా, ఆచారి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మాజీ కౌన్సిలర్ చిలుకల వెంకటసుబ్బయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే







**నంద్యాల జూలై 07 .పల్లె వెలుగు** మాజీ కౌన్సిలర్ చిలుకలవెంకటసుబ్బయ్య గౌడ్ వారి మాత ృమూర్తి మాజీ కౌన్సిలర్ చిలుకలలక్ష్మీ దేవమ్మ శుక్రవారం నాడు అనారోగ్యంతో మ ృతి చెందడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాష వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించి ఎన్నో సంవత్సరాల నుండి మా కుటుంబానికి అండగా నిలుస్తున్నారని వారి సేవలను మర్చిపోలేమన్నారు.అదేవిధంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, అడ్వకేట్ రామసుబ్బయ్య,మాధవస్వామి,మాధవ రెడ్డి ,యూనిస్ ,బషీర్, అహ్మద్ ,,రామచంద్రుడు ,ఎద్దురవి,నేసప్రసాద్, రవికుమార్, హుస్సేన్ రెడ్డి, షేక్ షా, రఫీ, తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డ్ స్థలంలో సీజ్ చేసిన రూములను ప్రభుత్వం అనుమతి లేకుండా ఎలా తెరుస్తారు.

**వక్ఫ్ బోర్డ్ భూములు కాపాడాలి.**

**పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలో బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న వక్ఫ్ బోర్డ్ స్థలంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ అధికారులు సీజ్ చేసిన రూముల్లో ఎలా తెరుస్తారని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ ప్రశ్నించారు. ఈ సందరరేగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ మౌలానా ముస్తాక్ అహ్మద్ 2019 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లీజ్ తీసుకొని డబ్బులు కట్టలేదని, 2023 సంవత్సరం జనవరి 17 తేదీన డబ్బులు కట్టలేదని వక్ఫ్ బోర్డ్ అధికారులు వచ్చి ,పోలీసులు,రెవిన్యూ అధికారులతో కలిసి రూములకు సీజ్ చేయడం జరిగింది. కానీ నేడు అధికార పార్టీ అండా దండా చూసుకొని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ తన రాజకీయ అండతో అధికారులు సీజ్ చేసిన రూముల్లో తాళాలు పళగొట్టి తన కార్యాలయంగా మార్చుకోవడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ భూములను కాపాడాల్సిన నాయకులే ,నేడు నంద్యాల పట్టణంలో బాలాజీ కాంప్లెక్స్ ఉన్న 1.74 సెంటు స్థలంలో

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కబ్జాకు చేస్తున్నారని వారు తెలిపారు. నిన్న రాత్రి సోషల్ మీడియాలో వచ్చిన వీడియో ద్వారా స్పష్టంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుర్చీలో కూర్చొని సీజ్ చేసిన రూముల్లో పగలగొడుతున్న కూడా ఇప్పుడు వరకు అధికారులు ఆయన పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సామాన్య ప్రజలు వక్ఫ్ బోర్డ్ స్థలంలో

సీజ్ రూములు ఓపెన్ చేస్తే వక్ఫ్ బోర్డ్ అధికారులు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కేసులు పెడతారు. కానీ నేటి వరకు వక్ఫ్ బోర్డ్ అధికారులు బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న స్థలంలో ఎందుకు పరిశీలన చేయలేదని ఆ నాయకుడు ద్వారా ఏమైనా మామూలు తీసుకున్నారని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ మినిస్టర్ నారా లోకేష్, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫారుక్ తక్షణమే స్పందించి ఇలాంటి వాళ్లపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కలిసివచ్చే అన్ని మైనార్టీ సంఘాలను విద్యార్థి యువజన సంఘాలను కుల సంఘాలను కలుపుకొని పోరాటాలకు శ్రీకారం చూడతామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.




# ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి





## రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు.. ఇందుకు సంబంధించి కొన్ని మండలాల నుంచి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు...ప్రజల నుండి సానుకూల స్పందన ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుని సరిదిద్దుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా క ృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 22, పత్తికొండ ఆర్డీఓ వద్ద 19, కర్నూలు ఆర్డీఓ వద్ద 15, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు...రీ సర్వే కు సంబంధించి కర్నూలు సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వద్ద రీ ఓపెన్ కేసులు అత్యధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సర్వే శాఖ ఏడి ని ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, ,కలెక్టరేట్ ఏవో వద్ద 3, ఉద్యాన శాఖ, సర్వే ఏడి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డీపీఓ ల వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు

రానున్న 10 రోజుల్లో బిఎల్ఓ లను అపాయింట్మెంట్ చేసే విధంగా చర్యలు చేపట్టండి బిఎల్ఓ లు చాలా మంది బదిలీలు అయ్యారని, ఈసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఉండదని , ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందని, రానున్న 10 రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్ లో బిఎల్ఓ లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓ లను ఆదేశించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# సూది రెడ్డి పల్లె హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు...

**కర్నూల్ డిఎస్పి జె .బాబు ప్రసాద్**

**కర్నూల్ డిఎస్పీ ఆఫీస్ లో నిందితుల వివరాలను మీడియాకి వెల్లడించిన డీఎస్పీ.**

**నేరానికి ఉపయోగించిన కత్తులు , బైకులు స్వాధీనం.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సూదిరెడ్డి పల్లె గ్రామములో 01.07.2025 వ తేదీన రాత్రి సుమారు 7.45 నిమిషాలకు కురువ శేషన్న అనే వ్యక్తి తనకూతురు శకుంతల ఇంటిలోని బెడ్ రూమ్ లో పడుకొని ఉండగా, అదే గ్రామానికి చెందిన పరుశురాముడు మరియు అతని మిగిలిన ముగ్గురు అన్నతమ్ములు కలిసి ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి ఫిర్యాదు తండ్రి పడుకొని ఉండగా, పై నలుగురు వ్యక్తులు కురువ శేషన్నను చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడి చేయగా, ఆ దాడిలో అతడు చనిపోగా, అతని యొక్క కుడి కాలును (మోకాలు క్రింది భాగామును) వేరు చేసి బైక్ లో తీసుకొని వెళ్ళినారనే దానిపై చనిపోయిన శేషన్న కూతురు శకుంతల ఫిర్యాదు మేరకు కర్నూల్ తాలూకా పోలీస్ వారు %జతీ.చీశీ.257/2025 ఖ/ంవఙ 329(4),126(2),127(2), 118(2), 103(1) తీ/ష 3(5) దీచీూ%-2023 గా నమోదు చేసినారు. ముద్దాయిల కోసం కర్నూల్ డి. ఎస్. పి వారి ఆధ్వర్యంలో, కర్నూల్ తాలూకా %జ×% శ్రీధర్, %వా×% చంద్రశేఖర్ రెడ్డి మరియు సిబ్బందిని బ ృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది. తదుపరి రాబడిన సమాచారం మేరకు తాలూకా %జ×% , 06.07.2025 వ తేదీన సాయంత్రం 5.00 గంటల కాలమప్పుడు వెంగన్న బావి దగ్గర లో గల శివాలయం వెనుక వైపు 1.కురువ పరుశరాముడు, వయస్సు 29 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-

**సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా.**

2.కురువ విజయ కుమార్ ఏ కుమార్, వయస్సు 34 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న,

**ఇంటి నెంబర్: 1-2,** సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా,

3.కురువ గోవిందు ఏ చౌదరి, వయస్సు 37 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 2-105,సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా.

4.కురువ బీసన్న, వయస్సు 49 సం రాలు తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-1, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా. పై తెలిపిన ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన కత్తులను మరియు మోటార్ సైకల్ ను స్వాదినము చేసుకున్నారు. కేసులను సత్వరం ఛేదించిన కర్నూల్ సబ్ డివిజన్ డి. ఎస్.పి, జె. బాబు ప్రసాద్ వారిని మరియు వారి సిబ్బందిని జిల్లా %వ్రా% విక్రాంత్ పాటిల్ %ఖూా% అభినందించినారు.

# డిజిటల్ అసిస్టెంట్ల బదలీలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 8** : బండి ఆత్మకూరు మండలంలో ని పలు సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ బదిలీలలో భాగంగా గత జూన్ నెల 30 తేదీన నే ఉత్తర్వులు జారీ చేశారు. వ ృద్ధాప్య పింఛన్ జూలై 1 నుండి పంపిణీ చేయాల్సి ఉండగా ఆ కారణంగా వీరిని రిలీవ్ చేయలేదని తెలుస్తోంది. మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నల్లమల శరత్ కుమార్ వెలుగోడు మండలం వేల్పనూరు కు బదిలీ అయ్యారు. లింగాపురం సచివాలయంలో పనిచేస్తున్న ఎండూరు జగదీష్ గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి బదిలీ అయ్యారు. కడమల కాలువ గ్రామంలో పనిచేస్తున్న షేక్ ఇమ్రాన్ ను మహానంది మండలం బొల్లవరం గ్రామానికి బదిలీ చేశారు. సంత జుటూరులో పనిచేస్తున్న అడివి శ్రీ ప్రియాంకను బండి ఆత్మకూరు సచివాలయానికి బదిలీ చేశారు. ఈ కోడూరు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న విశ్వనాథరెడ్డిని ఏ కోడూరుకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. ఏఐటీయూసీ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని చైర్పర్సన్ కి, డిప్యూటీ కమిషనర్ కి ఇవ్వడం జరిగిందని, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మీ, ఓబులేసు, మరియు పట్టణ అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి శివరాం, మస్తాన్ తెలిపారు . అనంతరం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తించాలని మున్సిపల్ కార్మికుల రిటైర్ అయిన వారి స్థానంలో మరణించిన వారి స్థానంలో వారి కుటుంబాలకే తిరిగి పనులు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు కార్మికులకు పనిముట్లు అందివ్వాలని, కార్మికులను సచివాలయాలకు బదిలీ చేసి కార్మికుల కొరతను నివారించాలని, కార్మికులకు పని భారం ఎక్కువ అయినందుకు కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కావున డివిజన్ ఆఫీసులో ఏర్పాటుచేసి వారికి మాస్టారు అక్కడే ఏర్పాటు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వందమంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**


**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 19 అర్జీలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. స్టాంటన్పురం ఏ టు జెడ్ ఫంక్షన్ హాలు వెనుక ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మించాలని స్థానికుడు పవన్ కుమార్ కోరాడు. 2. బాబా బ ృందావన్ నగర్ నందు తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికులు కే.వి. క్రిష?రెడ్డి, టి.జయప్రకాశ్, తదితరులు విన్నవించారు. 3. విఠల్ నగర్ సవరమ్మ గుడి వద్ద రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు పి.వెంకటేశ్వరావు, మద్దిలేటి, బాలాజీ, రాముడు, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు . పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఉద్యమం అనే పదం నుంచి ఉదయించిన నాయకుడు, దళిత వర్గ పోరాటయోధుడు, ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావానికి మూల కారకుడు, పట్టుదలకు సూర్తి ప్రదాత, %వీ=ూ% జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందక ృష? మాదిగ జన్మదిన వేడుకలు పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది,పాముల కుమార్ %ఎతీజూం% టౌన్ ప్రెసిడెంట్ వారి అధ్యక్షతన, కాశపోగు. సూరి %ఎతీజూం% జిల్లా అధికార ప్ర తినిధి ఆధ్వర్యంలో, వారి ఆహ్వానం మేరకు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఎస్ నాగరాజు యాదవ్, %దీజీవీ% జిల్లా ఉపాధ్యక్షులు %ఎ%. రవితేజ పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ ఒక లక్ష్యం కొరకు సుదీర్ఘ పోరాటం చేసినటువంటి ఆ మహనీయుడి జన్మదిన వేడుకలో మేము పాల్గొనటం అద ృష్టంగా భావిస్తున్నామని, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ వారి తెలంగాణ బహిరంగ సభ సుమారుగా 10 లక్షల మంది ప్రజల సమక్షంలో వారి ఆకాంక్ష నెరవేర్చుకోవడం అనేది ఆ మహానుడి పూర్వజన్మ సుక ృతంగా వారి పోరాట ప్రతిమ మరియు వారి లక్ష సాధనకై వారు క ృషిచేసిన స్మ ృతులను అందరికీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు %వీ=ూ% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు



# ముగిసిన మొహరం వేడుకలు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. మొహరం నెల ప్రారంభంలో పీర్లను మకానాల్లో కొలువు తీర్చి ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. గ్రామంలో పీర్ల పండుగను కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామున పెద్ద సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పీర్ల స్వాములకు ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కాయ కర్పూరాలు సమర్పించారు. అనంతరం పీర్ల స్వాములను రంగురంగుల దట్టీలు, వెండి ఆభరణాలు, పూలతో పీర్లను అలంకరించి, గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండాల వద్ద పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో గడిపారు. సోమవారం సాయంత్రం పీర్లు ఏటికి వెళ్లే కార్యక్రమం ప్రారంభం కాగా యువకులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.దారి పొడవునా భక్తులు పీర్ల స్వాములకు చక్కెర చదివింపులు సమర్పించారు.పీర్ల చావిడిల వద్ద కొలువుదీరిన పీర్లను తప్పెట్లు, వాయిద్యాలతో ఏటికి సాగనంపారు.

# ఇదేం పంపిణీ అంటున్న రైతులు

### సంత జూటూరులో పంపిణీ ఎన్నడు?
### సమృద్ధిగా స్టాక్ అంటున్న అధికారులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 8 : ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువుల పంపిణీ విషయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఏ కోడూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం లో అధికారులు ఇష్టం వచ్చినట్లుగా ఎరువులను పంపిణీ చేశారని అంటున్నారు. సహకార సంఘం అధికారుల అవగాహన అవగాహన రాహిత్యం వల్ల రైతుల అవస్థలు పడుతున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం సహకార సిబ్బంది ఒక్కో రైతుకు పది బస్తాలు చొప్పున యూరియాను పంపిణీ చేశారు. ఆధార్ కార్డు తో పాటు ల్యాండ్ రికార్డులను కూడా పరిశీలించి ఎరువులను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించినప్పటికీ సహకార సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ విషయంపై రైతుల నుండి విమర్శలు వెల్లు వె త్తడంతో వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సోమవారం ఏ కోడూరు సహకార సంఘాన్ని సందర్శించి స్టాక్ ను తనిఖీ చేశారు. ఒకరోజు ఒక గ్రామం చొప్పున ఎరువులను పంపిణీ చేయాలని సహకార సిబ్బందికి సూచించారు. అయితే మండలంలో 415 టన్నుల యూరియా ప్రైవేట్ డీలర్లకు సొసైటీలకు చేరినది కాబట్టి రైతులు అవసరాలు మేరకు యూరియాను పంపిణీ చేస్తామని అన్నారు. మండలంలో యూరియా మరియు ఇతర ఎరువులు సమ ృద్ధిగా నిలువలు ఉన్నాయని తెలిపారు. ఏ కోడూరు సహకార సంఘంలో ఎరువుల పంపిణీ బిల్ బుక్కులు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.




**సంత జూటూరులో పంపిణీ ఎన్నడు?** మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని పరమటూరు రైతు సేవ సహకార సంఘంలో ఎరువులు ఎప్పుడు పంపిణీ చేస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. సొసైటీ పరిధిలో 11 గ్రామాలు ఉన్నాయి. సొసైటీకి ఇప్పటికే 400 బస్తాల డిఏపి 534 బస్తాల యూరియా స్టాక్ వచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ స్టాకును పరమటూరు దేవలాపురం, భోజనం, బండి ఆత్మకూరు గ్రామాలలో మంగళవారం పంపిణీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఒక్కొక్క రైతుకు ఐదు బస్తాల చొప్పున పంపిణీ చేస్తే కేవలం 186 మంది రైతులకు మాత్రమే ఎరువులు సరిపోతాయని తెలుస్తోంది. మరి నాలుగు గ్రామాల రైతులకు ఈ ఎరువులు ఎలా సరిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ కి వచ్చిన ఈ ఎరువులు మెట్ట రైతులకు పంపిణీ చేస్తారా లేక మాగాణి రైతులకు ఇస్తారా అని అంటూ రైతులు ప్రశ్నించుకుంటున్నారు.

# రాజువయ్యా... మహా రాజువయ్యా రాజన్న.. రాజసం

### -చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్





నంద్యాల ప్రతినిధి. జూలై 07 . (పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ వై ఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని వైస్సార్ చిత్రాన్ని మహారాజు గెటప్ లో వేసి చిత్రానివాళ్లు అర్పించారు. ఏ 3 డ్రాయింగ్ చార్ట్ మీద వాటర్ కలర్ పెయింటింగ్స్ తో వేశారు. ఈ చిత్రాన్ని 4 గంటల సమయంలో వేశారు. ఈ చిత్రం లో రాజన్న రాజసం, ఆకట్టుకొనే ఆ ఠీవి, చిరు మందహసం, మహారాజు గా చిత్రంలో చూపించారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకోవాలని పాదయాత్ర చేపట్టి 1467 కిలోమీటర్లు నడిచారు. పేద ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు, పేద విద్యార్థులు ఇలా ఎంతో మంది పడుతున్న కష్టాలు చూసి చలించి పోయారు.2004 లో ముఖ్యమంత్రి గా పదవి చేపట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి గొప్ప పరిపాలన అందించారు.2009 లో మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే రెండో సారి కేవలం సీఎం అయిన 3 నెలలకే సెప్టెంబర్ 2 న చిత్తూరు జిల్లా లోని రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ హెలికాప్టర్ ప్రమాదం లో మరణించారు. వైస్సార్ మరణం కోట్లాది ప్రజలకు తీవ్ర వేదనకు గురి చేసింది. భౌతికంగా వైస్సార్ లేకపోయినా కోట్లాది ప్రజల గుండెల్లో వున్నారు. భారతదేశం లోనే గర్వించదగ్గ మంచి నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. సాయం కోరి వచ్చిన వారికి అండగా, మంచి పరిపాలన అందించిన మహారాజు గా, మంచి ముఖ్యమంత్రి గా ప్రజల హ ృదయాల్లో ఎల్లప్పుడూ వుంటారు. కోట్లాది ప్రజల అభిమానుల్లో నేను ఒకడిని. అందుకే మా రాజన్న జయంతి, వర్ధంతుల సందర్భంగా వైస్సార్ చిత్రాలను వినూత్న రీతిలో వేసి చిత్ర నివాళులు అర్పిస్తూ వుంటాను.

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి. సీపీఐ




మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని అబ్బీపురం గ్రామ సమస్యలను పరిష్కరించకపోతే శ్రీశైలంలో ఉన్న ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షల ద్వారా ఉద్యమిస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా పక ృద్దీన్ హెచ్చరించారు. సోమవారం అబ్బీపురం గ్రామంలో సిపిఐ శాఖ మహాసభ కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అవి అమలు చేయాలన్నారు.తూతూ మంత్రంలా 2 పథకాలు అమలు చేసి మిగతా వాటిపై ద ృష్టి పెడుతున్నామంటున్నారే గానీ అమలు చేయడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ పథకాల పేరుతో పక్కదారులు పడుతూ ఉన్నాయని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు గత 10 వారాలుగా డబ్బులు పడడం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను పథకాలని ఆ నిధులను కూడా వాడుకుంటున్నారని విమర్శించారు. మహానంది మండలంలో గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జగనన్న కాలనీలకు ఇచ్చిన స్థలాలకు ఇల్లు నిర్మించేందుకు నిధులు ఇవ్వకపోవడంతో, ఇచ్చిన ఆ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి పాములు పుట్ట తిరుగుతున్నాయన్నారు. అబ్బీపురంలోని చెంచు కాలనీ అభివ ృద్ధికి వచ్చిన నిధులు కూడా పక్కదారులు మల్లాయని, నేటికీ చెంచు కాలనీ ప్రజలు పూరి గుడిసెల్లో పాము పుట్రల మధ్య జీవించడం చాలా విచారకరమన్నారు.జిల్లా ఉన్నతాధికారులు, ఐటిడిఏ అధికారులు చెంచు కాలనీ పై ద ృష్టి పెట్టకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాదీక్షకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో

సిపిఐ మండల కార్యదర్శి. ఆర్ సామేలు, మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు, రాజా, లక్ష్మిదేవి, లక్ష్మయ్య, నరసింహుడు,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల



నంద్యాల ప్రతినిధి. జూలై 07 . (పల్లె వెలుగు ):నెరావాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జూలై మొదటి వారం సందరరేగా వన మహోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పర్యావరణ పరిరక్షణ, వ ృక్షాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయలక్ష్మి(నంద్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి) మాట్లాడుతూ, “వన మహోత్సవాన్ని కేవలం ఒక వారం కాదు, ప్రతి రోజు జరుపుకోవాలి” అని అన్నారు. వ ృక్షాలు శుద్ధమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి, అధిక వేడి తగ్గించుతాయి, భూమి ఉషో?గ్రతను నియంత్రిస్తాయి, గ్లోబల్ వార్మింగ్‌ను అడ్డుకుంటాయి అని వివరించారు.అనంతరం, పాఠశాల ప్రధానాచార్యులు మొమిన్ ఫరైతుల్లా తన ప్రసంగంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఇవి మన భవిష్యత్తుకు ఆయుధాలుగా పనిచేస్తాయని తెలిపారు. చిన్న వయస్సులోనే పిల్లలకు పర్యావరణాన్ని ప్రేమించే గుణాన్ని అలవర్చడం ఎంతో అవసరమన్నారు.వన మహోత్సవ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఈ సంవత్సరం యొక్క థీమ్‌ను “ఒక మొక్క %--% తల్లికి అర్పణ” గా ప్రకటించారు. విద్యార్థులు తమ తల్లుల పేరుతో ఒక మొక్కను నాటి దాన్ని ప్రేమగా సంరక్షించాలని కోరారు.చివరిగా, పాఠశాల ఛైర్మన్ నెరవతి ఆనందగుప్త మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమిష్టి క ృషిని అభినందించారు. “మన భూమిపై ఆరోగ్యంగా జీవించాలంటే వ ృక్ష నాటనను జీవిత భాగంగా చేసుకోవాలి” అని ఆయన చెప్పారు.కార్యక్రమం ముగింపుగా ముఖ్య అతిథి విజయలక్ష్మి , డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి, ఛైర్మన్ నెరవతి ఆనందగుప్త విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి వన మహోత్సవాన్ని విజయవంతంగా ముగించారు.ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల పాఠశాల చూపిన నిబద్ధతకు మెరుగైన ఉదాహరణగా నిలిచింది.




# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలి

### రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీనివాస రెడ్డి నంద్యాల డిసిసి అధ్యక్షులు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జె లక్ష్మీ నరసింహ యాదవ్ వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లతో అనుబంధ సంఘాల అధ్యక్షులతో మండల కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశమై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని ఈ విషయాలను ప్రతి కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు తెలియజేయాలని అలాగే నంద్యాల జిల్లాలో జిల్లా, మండల కమిటీలతో పాటు గ్రామ కమిటీ, బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని త్వరలో నంద్యాల జిల్లాలో జిల్లా పార్టీ కార్యాలయంతో పాటు నియోజకవర్గాలలో పార్టీ కార్యాలయాలు త్వరలో ప్రారంభమయ్యేలా క ృషి చేస్తానని అలాగే నియోజకవర్గాల కోఆర్డినేటర్లు నాయకుల కార్యకర్తల సమన్వయంతో గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతుందని ప్రజలలో నమ్మకం కలిగించాలని పార్టీ కోసం పనిచేసి ప్రజలతో మమేకం కావాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనంతరం నంద్యాల డిసిసి అధ్యక్షులు జె లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు బూత్ కమిటీలను త్వరలో పూర్తి చేయాలని తెలియజేశారు. అనంతరం ఎం శ్రీనివాస్ రెడ్డి కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ నాయకులతో సమావేశమై కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ సమస్యలను నాయకుల అభిప్రాయాలను, సూచనలను తెలుసుకొని అధిష్టానం ద ృష్టికి తీసుకువెళ్లి అధిష్టానంతో మాట్లాడి పరిష్కరిస్తామని ఈ సందరరేగా శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య, ఇస్మాయిల్, గార్లపాటి మద్దిలేటి, తేనె నాగరాజు ఉపాధ్యక్షులు జనార్ధన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, రాజశేఖర్ బీసీ సెల్ ఎం మద్దిలేటి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐఎన్టియుసి ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ జిల్లా అధ్యక్షులు ఎజాజ్ అహ్మద్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్ ఐఎన్టీయూసీ ఎన్ సుంకన్న, సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హై, జాన్ సదానందం మహిళా కాంగ్రెస్ పై సుజాత, ఏ లలిత హైమావతి మొదలగు వారు పాల్గొన్నారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 75 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 07-07-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని.** 1) శిరివెళ్ల గ్రామం నందు సుబ్బరాయుడు అనే వ్యక్తి వద్ద 2,00,000/- లకు నెలకు 10,000/- చొప్పున చీటి డబ్బులు కట్టను. చీటీ మొత్తం పూర్తయి రెండు నెలలు అవుతున్న డబ్బులు ఇవ్వడం లేదు. ఎందుకు ఇవ్వడంలేదని సుబ్బరాయుడును అడగగా మీ అన్న డబ్బులు ఇవ్వాలి మీ అన్న అప్పు నువ్వు కట్టు అని దబాయిస్తున్నాడని న్యాయంగా నాకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి నన్ను బెదిరిస్తున్నాడు.నాకు న్యాయం చేయండని శిరివెళ్ల గ్రామానికి చెందిన కె.రాఘవేంద్ర జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).ఎం. తిమ్మాపురం నందు నా అరటి పొలంలోనికి ఔటు వెంకటరమణ




అను వ్యక్తి అక్రమంగా ప్రవేశించి సుమారు 150 అరటి చెట్లను నరికి వేశాడని నాకు న్యాయం చేయండని అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నంద్యాల మండలం పులమద్ది గ్రామం నందు నా పొలం మధ్యలో కరెంటు స్తంభాలు వేశారని వాటిని తీసివేయాలని ఎలక్ట్రికల్ ఎం డి కి విజ్ఞప్తి చేయగా వారంలోపు తీసివేస్తామని చెప్పారని కానీ స్తంభాలు తీసివేయకుండా ఇప్పుడు కరెంటు వైర్లు కూడా లాగడం జరిగిందని నాకు న్యాయం చేయండి అని పులిమద్ది గ్రామానికి చెందిన ఉమాదేవి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

4).గోస్పాడు మండలం ఎం.చింతకుంట గ్రామానికి చెందిన డి.హుస్సేనమ్మ సిరిపురం టౌన్షిప్ (దీపిగుంట్ల సమీపంలో) లోని ఒక ప్లాట్ కొనుగోలు నిమిత్తం, పాణ్యం గ్రామానికి చెందిన డి. జమాల్ బాషా అనే వ్యక్తికి ఫోన్ పే మరియు నగదు రూపంలో మొత్తం రూ.3,20,000/- చెల్లించిందని, అయితే, చాలా కాలం గడిచినా అతను ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చాడు. మేము గట్టిగా అడిగినపుడు, "మీ డబ్బులు నేను వాడుకున్నాను, త్వరలో రిజిస్ట్రేషన్ చేస్తాను" అని చెప్పి, ప్లాట్ రిజిస్ట్రేషన్ అలస్యం చేశాడు. తర్వాత కూడా అతను రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో మేము మరోసారి రూ.3,20,000/- చెల్లించి వేరే మార్గంలో (యజమాని ద్వారా) ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి వచ్చింది. మేము డబ్బులు అడిగినప్పుడల్లా అతను "మీకు డబ్బులు ఇవ్వను, ఇంకా అడిగితే మిమ్మల్ని చంపేస్తాను" అని బెదిరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మా ఫిర్యాదును పరిశీలించి, డి. జమాల్ బాషా అనే వ్యక్తిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాకు డబ్బులు తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని డి. హుస్సేన్ అమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన చిదానంద సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రామకృష్ణ

**భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా.**

ఆదోని పల్లె వెలుగు జూలై 7 ఈరోజు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామక ృష? ఆలూరు మండల పర్యటనలో భాగంగా ఆలూరు అసెంబ్లీ నుంచి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్స్ గా ఎన్నికైన చిదానంద మరియు ఎన్ ఎం మల్లయ స్వామి సన్మాన కార్యక్రమం నిర్వహించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్స్ వారి వారి



అనుభవాలను పంచుకున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు క ృషి చేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ జిల్లా కన్వీనర్ సి లోకేష్ కుమార్, ఆలూరు అసెంబ్లీ కన్వీనర్ డి ఎం వెంకట రాముడు, ప్రోగ్రామ్ కో కన్వీనర్లు యువ రాజు, ఉసేనప్ప యాదవ్, అడ్వకేట్ లోకేష్, బసవ మరియు మండల అధ్యక్షులు బసవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్స్ చిదానంద, ఎన్ ఎం మల్లయ స్వామి, సీనియర్ కార్యకర్తలు రవీంద్ర రావు, విరూపాక్ష రెడ్డి, ఆలూరు అసెంబ్లీ నాయకులు తదితరులు అందరూ పాల్గొన్నారు.



# విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం




**విద్యార్థిని పై ఆటో డ్రైవర్ చేసిన అత్యాచారాన్ని ఖండించండి.**

**అత్యాచారాలకు కారణం అవుతున్న విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం.**

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ.**

ఆదోని పల్లె వెలుగు జూలై 7 ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో అత్యాచారానికి గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా పిడిఎస్ఓ విద్యార్థి నాయకురాలు నికిత మాట్లాడుతూ బెలగల్ మండలానికి చెందిన విద్యార్థిని పత్తికొండలో హాస్టల్లో ఉండి చదువుతోంది. అనారోగ్యం పాలవటంతో తన తల్లితో కలిసి ఎమ్మిగనూరులో చికిత్స పొంది తిరిగి ఒంటరిగా హాస్టల్ కి వస్తున్న సమయంలో, ఒక ఆటో డ్రైవర్ ఆటో ఎక్కించుకొని, మాయమాటలు చెప్పి ఆమెని అడవిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేయడం జరిగింది. ఈ అత్యాచారానికి పాల్పడిన ఆటో డ్రైవర్ను కఠినంగా శిక్షించాలని సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో అత్యాచార ఘటనల పరంపర కొనసాగుతోంది. నెలల పిల్లల నుంచి ముసలి వాళ్ళ వరకు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. ఇలాంటి ఘటనలు జరిగిన ప్రతిసారి నిందితులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారైతే కఠినంగా శిక్షిస్తామని, కఠినమైన చట్టాలు తీసుకొస్తామని పాలకులు అంటున్నారు.కానీ ఈ అత్యాచారాలకు,లైంగిక దాడులకు మూల కారణమైన మద్యం,మత్తు పదార్థాలు,అశ్లీల సినిమాలు, వీడియోలను నిషేధించడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు సరికదా దగ్గరుండి మరీ పెంచి పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) గా కళాశాల విద్యార్థిని పై జరిగన అత్యాచారాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. పిడిఎస్ఓ సభ్యులు శ్రావణి మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం ఒక రోజుకి ఈ దేశంలో 86 మంది మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇది కేవలం నమోదవుతున్న కేసుల సంఖ్య మాత్రమే. ఇంకా బయటకు రాని ఘటనలు అనేకం. ఇటువంటి ఘటనలన్నింటిలో కూడా మనం పరిశీలిస్తే నిందితులంతా ఈ దారుణానికి ఒడిగట్టే ముందు అశ్లీల సినిమాలు,వీడియోలు చూసి ఉండటం లేకపోతే మద్యం, మత్తుపదార్థాలు సేవించి ఉండడము జరుగుతుంది. ఈ హత్యలు అత్యాచారాలకు మూల కారణాలైన ఈ మద్యం మత్తుపదార్థాలు, అశ్లీల సినిమాలను నిషేధించనంత కాలం ఈ అత్యాచారాలు నిర్మూలించబడవు.ప్రభుత్వాలు చేయవలసింది కఠినమైన చట్టాలను తీసుకురావటం మాత్రమే కాదు. వీటికి మూల కారణాలైన వీటన్నింటినీ ముందుగా నిషేధించాలని, పిడిఎస్ఓగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావంతి తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో పిచికారి.

**మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని..**



మహానంది, పల్లె వెలుగు డ్రోన్ల ద్వారా రైతులు తక్కువ సమయంలో ఎకరాకు ఆరు నిమిషాల్లో పురుగుల మందు పిచికారి చేయవచ్చు అని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశశ్విని పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో రాష్ట్రీయ క ృషి వికాస యోజన పథకం కింద డ్రోన్ పరికరాన్ని భువన రైతు గ్రూప్ కి పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ... డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో పిచ్చికారి చేయడంతో వల్ల పురుగులు, తెగుళ్ళ నివారణ సమర్థవంతంగా చేయవచ్చు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు 80 శాతం సబ్సిడీతో రూ 7,84, 000 లతో డ్రోన్లను అందజేయడం అభినందనీయం అన్నారు.ప్రతి రైతు వీటి వినియోగాన్ని పెంచుకొని, ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి ,ఈఓఆర్డి నాగేంద్రుడు ,గ్రామాల వ్యవసాయ విస్తరణాధికారులు , గ్రామ వ్యవసాయ సహాయకులు, భువన రైతు గ్రూపు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ , కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్ , కర్నూలు ను తనిఖీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ ను ఆకస్మిక తనిఖీ చేసి ఆ హాస్ట ల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకొనివేళతాము అని తేలేయజేశారు.హాస్టల్ వార్డెన్స్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెరూలో బయటపడిన వేల సంవత్సరాల నాటి ప్రాచీన నగరం

అమెరికా ఖండంలోనే అత్యంత ప్రాచీన నాగరికతగా భావించే 'కారల్'కు సంబంధించిన కీలక రహస్యాలను ఛేదించే దిశగా పురావస్తు శాస్త్రవేత్తలు భారీ ముందడుగు వేశారు. పెరూలో 'పెనికో' అనే ఓ పురాతన నగరాన్ని తాజాగా గుర్తించారు. ఆసియా, మధ్యప్రాచ్యంలో తొలి నాగరికతలు విలసిల్లిన కాలంలోనే ఈ నగరం కూడా ఉనికిలో ఉండి ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

## రీ బొడ్డురాయి నిర్మాణ ప్రతిష్ట కు ఎన్ఎండి ఫిరోజ్ కు ఆహ్వానం.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక పోన్నాపురం గ్రామంలో 4-8-2025 వ తేదీ సోమవారం ఉదయం 8:18 నిమిషాలకు జరుగు పోన్నాపురం గ్రామ బొడ్డు రాయి పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంనకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 19 వార్డు టిడిపి యువ నాయకులు కోడూరు జగదీష్ , టిడిపి సీనియర్ నాయకులు కంభగౌని తిరుమలగౌడ్ , కె.నాగమద్దిలేటి , వడ్డే జనార్దన్, నాగభాషణం, సుబ్బయ్య, చంద్ర,నాగార్జున, సుధాకర్, లక్షమయ్య, వంశి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల10వతేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

దొర్నిపాడు జులై 7 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం మండల విద్యాశాఖ అధికారి మనోహర్ రెడ్డి అధ్యక్షతన తాసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో సావిత్రిలు, టీచర్స్ సమావేశం నిర్వహించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వము ఈనెల 10వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు, ఈ మెగా కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థి నీ,విద్యార్థుల యొక్క తల్లిదండ్రు లు ప్రజాప్రతినిధు లు పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించాలన్నారు, ప్రతి పాఠశాలకు ఒక బాధ్యుడు ఉండేలా చూసుకోవాలన్నారు, అదేవిధంగా షెడ్యూల్ ప్రకారము కార్యక్రమం నిర్వహించాలన్నారు ఇది రాజకీయాలకు అతీతంగా జరపాలని వారు కోరారు ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు ప్రతి ఒక్కరు వారి యొక్క సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు, ముఖ్యంగా విద్యాభివ ృద్ధి పాఠశాల అభివ ృద్ధికి పాటు పడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామచంద్రయ్యమండలములోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సుఖీభవ జాబితా తప్పులను సవరించండి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 8: అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన జాబితా తప్పులను సవరించాలని మండల తహసీల్దార్ పద్మావతమ్మ వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. సోమవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ కార్యదర్శిలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ



సందరరేగా వారు మాట్లాడుతూ మండలానికి 766 అనర్హుల జాబితాను పరిశీలించి తప్పులను సవరణ చేయాలని సిబ్బందిని హెచ్చరించారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో మిగులు భూములు ఇనా భూములు డి పట్టా భూములు కలిగిన రైతుల జాబితాను రెండు రోజుల్లో ఇవ్వాలని వీఆర్వోలకు సూచించారు. ఈ జాబితాలను ధ ృవీకరించి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి కొరకు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలంలోని గ్రామ రెవెన్యూ కార్యదర్శి అందరూ పాల్గొన్నారు.



# ఖరీఫ్ కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు జూలై 15 వ తేది నుండి నీటి విడుదలకు నిర్ణయం





**ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఖరీఫ్ కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు జూలై 15 వ తేది నుండి నీటిని అందించేందుకు నీటిపారుదల సలహా మండలి నిర?యించినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నీటిపారుదల సలహా మండలి సమావేశం లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్సీ బిటి నాయుడు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఎల్ సి కి సంబంధించి జూలై 10 వ తేదీ ఇండెంట్ పెడితే, 18 వ తేది నుండి నీటిని విడుదల చేసేలా నీటి పారుదల సలహా మండలి ద్వారా నిర?యం తీసుకోవడం జరిగిందని తెలిపారు... గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగిందన్నారు.. అలాగే హంద్రీ నీవా నుండి కల్లూరు మండలం నాయకల్లు, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామాల వద్ద రెండు స్లూయిస్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు..హంద్రీ నీవా కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెంచుతూ చేపడుతున్న విస్తరణ పనులను త్వరలో పూర్తిచేసి, జూలై 15 నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.. ఇది జిల్లాకు మంచి విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలన్నారు..గత ఏడాది జిల్లాలో అన్ని చెరువులను నింపడం వల్ల జిల్లాలో నీటి సమస్య అంతగా రాలేదన్నారు.. అదే విధంగా ఈసారి కూడా జూలై 15 వ తేది నీటినివిడుదల చేయగానే, చెరువులు నింపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఇలాగే మార్చి 31 వరకు చెరువులను నింపుతూనే ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. చెరువుల్లో పూడికతీత అవసరమైతే %చీ=జు+టా% కింద వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్లు టీములుగా ఏర్పడి, ఆయా ప్రాంతాల్లో చెరువులను వీఆర్వోల ద్వారా విజిట్ చేయించి, ఎక్కడైనా దెబ్బతిని ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు నగరానికి తాగు నీటి సమస్య లేకుండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కి ఎపుడైతే నీటిని విడుదల చేస్తారో, ఆ వెంటనే గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారిని ఆదేశించారు.. బసాపురం ట్యాంక్ మరమ్మత్తుల గురించి ఆదోని ఎమ్మెల్యే లేవనెత్తిన అంశంపై మాట్లాడుతూ, బసాపురం ట్యాంకు కు సంబంధించి కొంతమేరకు ఎన్ఆర్ఈజీఎస్ లో పనులు చేసే అవకాశం ఉండవచ్చని, ఆ అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ డ్వామా పీడీ వెంకటరమణయ్యను ఆదేశించారు. ఎల్ఎల్సి నుండి నీటి కొరకు ఎంత ఇండెంట్ పెడితే అంతే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.. బి. తాండ్రపాడు గంగమ్మ చెరువు కు సంబంధించి ఎన్జీటీ తీర్పు ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు.. జిల్లాలో యూరియా కొరత ఎక్కడ కూడా లేదని కలెక్టర్ తెలిపారు.. కొంత క ృత్రిమ కొరత స ృష్టిస్తున్నట్లు తెలుస్తోందని, వ్యవసాయ అధికారులతో ఈ అంశం పై సమీక్ష నిర్వహించి, సమస్య లేకుండా చూడాలని, ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అలాగే క ృత్రిమ కొరత స ృష్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా విస్తరణ పనుల పూర్తి, నీటి విడుదల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. అలాగే 77 చెరువులను ఎప్పటిలోపు నింపుతారని అధికారులను ప్రశ్నించారు. హంద్రీనీవా విస్తరణ పనులను త్వరలోనే పూర్తి చేసి, నీటిని విడుదల చేస్తామని, 77 చెరువులను నింపడానికి నాలుగు నెలల సమయం పడుతుందని హంద్రీనీవా ఎస్ ఈ సమాధానమిచ్చారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ అయ్యేది సమావేశాలు మొక్కుబడిగా కాకుండా, ఆచరణాత్మకంగా ఉండాలని అధికారులకు సూచించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలో అధికారంలోకి రాగానే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని, వచ్చిన నీటిని సాగునీరు, తాగునీరుకు పనికి వచ్చేలా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. కర్నూలు పార్లమెంట్ పరిధిలో సాగు నీరు లేకపోవడం వలన వలసలు జరుగుతున్నాయని, అందువల్ల వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణం కోసం క ృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ తెలిపారు.. ఆ మేరకు ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఈ సమావేశంలో తీర్మానం చేయాలని ఎమ్మెల్సీ సూచించారు. అలాగే ఆదోనికి సంబంధించి బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం ఇప్పటినుంచే జాగ్రత్త తీసుకోవాలని, గాజులదిన్నె ప్రాజెక్టును ముందుగానే నింపాలని ఎమ్మెల్సీ అధికారులకు సూచించారు.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టడానికి ఈ సమావేశంలో తీర్మానం చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లి తమ వంతు క ృషి చేస్తామని తెలిపారు.. హంద్రీనీవా నుంచి వాటర్ నీరు వదలగానే వెంటనే గాజులు తిన్న ప్రాజెక్టుకు నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని దీన్ని అధిక ప్రాధాన్యతగా భావించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.. అలాగే నాయకల్లు, లద్దగిరి గ్రామాల వద్ద పంటల సాగు కోసం రెండు స్లూయిస్ లు ఏర్పాటు చేయాలని, దీన్ని కూడా ప్రాధాన్యతగా భావించాలని ఎమ్మెల్యే కోరారు. ఓర్వకల్లు, కల్లూరు మండలాల్లోని అన్ని చెరువులను నింపాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ ఆదోని సబ్ డివిషన్లో మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించి 4 ఏఈలు, ఒక డి ఈ పోస్ట్ ఖాళీ గా ఉన్నాయని, ఒక్క ఇంజనీర్ కూడా లేకపోవడం వల్ల ప్రతిపాదనలు పంపడానికి ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందించి ఈరోజు ఒక డి ఈ, ఒక ఏఈ ని వెంటనే పోస్ట్ చేయాలని ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు.. ఆదోని తాగునీటి అవసరాలను తీర్చే బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఒకవైపు క ృంగిపోయిన నేపథ్యంలో 33 కోట్లతో మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.. అయితే ఇప్పుడు రెండవ వైపు కూడా కుంగిపోయిందని, తద్వారా 20% నీటిని కూడా నిల్వచేయలేని పరిస్థితిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఉన్నందున, వచ్చే వేసవిలోపు ఎస్ ఎస్ ట్యాంక్ ను మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యే కోరారు.. ఆదోని నియోజకవర్గం లోని గజ్జెల్లి పెద్ద హరివాణం నాగనాతనహళ్లి బసాపురం చిన్న హరివాణం మధిర హానవోలు తదితర ట్యాంకులకు సంబంధించి మెయిన్ కెనాల్ నుంచి పైప్లైన్లను ఆధునికరించాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపాలని ఎమ్మెల్యే కోరారు..

**కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ** కేసి కెనాల్, గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీరు ఎప్పుడు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు.. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం తీర్మానం చేయాలని సూచించారు.. బి తాండ్రపాడు గంగమ్మ చెరువు అన్యాక్రాంతమైందని, అన్యాక్రాంతమైన చెరువును పునరుద్ధరించాలని ఎన్జీటీ తీర్పు ఇచ్చిందని, ఆ మేరకు చెరువును కాపాడాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ కెసి కెనాల్ ఈ ఈ ప్రతాప్, మైనర్ ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసులు, జలవనరుల శాఖ డిప్యూటీ ఎస్ఈ మల్లికార్జున రెడ్డి, పి డబ్ల్యూ డి డిఈ శ్రీనివాస్ నాయక్, గాజులదిన్నె డిఈ విజయ కుమార్, ఆర్డీఎస్ ప్రాజెక్ట్ ఈఈ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ లు టిప్పు సుల్తాన్, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**విద్యాశాఖ మంత్రి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించాలి.**

**కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమా నిధులు విడుదల ఎప్పుడు.**

**రాష్ట్ర బడ్జెట్లో ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం.**

**విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్ లేక ఉద్యోగాలు వదిలేసుకుంటున్న విద్యార్థులు.**

**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయలు బకాయిలు విడుదల చేయాల.**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష.**




ఆదోని పల్లె వెలుగు జూలై 7 రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు,వసతి దీవెన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఆదోని పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష పాల్గొన్నారు.ఈ సందఠరేగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మొదటిలో విద్యార్థులకు కావాల్సింది 6400 కోట్ల రూపాయలు అయితే 600 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు 2600 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నాయకులు సంబరాలు జరుపుకున్నారు కానీ నేటికీ 2600 కోట్ల రూపాయల డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని పేర్కొన్నారు. కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైన తప్ప విద్యార్థుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్,పీజీ చదువుతున్న విద్యార్థులు తమ కోర్స్ పూర్తిచేసుకుని ఫీజియంబర్స్మెంట్ అందక సర్టిఫికెట్లు కళాశాలలోని ఉండిపోవడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినా కూడా వారు ఉద్యోగాలకు వెళ్లలేక వదులుకోవాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని తెలిపారు. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక కూలీనాలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు.పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయని పేర్కొన్నారు గతంలో పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేసేది కానీ జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదివే వారికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయడం జరుగుతోంది దానివల్ల చాలామంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 4600 కోట్లు విడుదల చేయాలని,పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందఠరేగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి, శేఖర్, సహాయ కార్యదర్శులు, మోహన్, శివ, నాయకులు, హాజీ, సేవేంద్ర, వీరేష్, రాజశేఖర్, అంజి, మహిళా నాయకురాలు, నిషాద్, ఫాతిమా, తబుసుమ్, వైశాలి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు

**విద్యార్థులు ప్రాణాల అరిచేతులు పెట్టుకొని బడికి వెళ్లాలి.**

**అధికారులకు వినతి పత్రం ఇచ్చినా కూడా పట్టించుకోవడం లేదు.**

**అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.**

**సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన డిఎస్ఎఫ్ నాయకులు.**




ఆదోని పల్లె వెలుగు జూలై 7 డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మారియా భరద్వాజకు వినతి పత్రం అందజేశారు జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్ మాట్లాడుతూ.గత సోమవారం పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం ఇచ్చినా కూడా అధికారులు స్పందించలేదు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు ఇప్పటికైనా స్పందించి ధనాపురం గ్రామంలో హై స్కూల్ కు వందల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు. కానీ అక్కడ బారి కేడ్లు లేనందువల్ల వాహనాలు అతివేగంగా రావడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.కావున పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, చెప్పినా కూడా అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్యం చూపిస్తూ కాలయాపన చేస్తున్నారు విద్యార్థుల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం విద్యార్థులు రోడ్డు మార్గంలో దాటేటప్పుడు విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని అన్నారు.ఇప్పటికైనా విద్యార్థులను ద ృష్టిలో ఉంచుకొని ధనాపురం హైస్కూల్ పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులను రోడ్డెక్కించి ధర్నాకు దిగేందుకు సిద్ధమవుతామని మరొక్కసారి అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు వినోద్,మురళి,కిరణ్ రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఎంఆర్పీఎస్ 31వ ఆవిరాపే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మహానంది మండల ఇన్చార్జి పూల. వెంకట సుబ్బన్న,జిల్లా నాయకులు కో ఇన్చార్జి గోష్పాతుల. నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక ృష? మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, కేక్ కట్ చేసి మంద కృష? కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, సంబరాలు జరుపుకున్నారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిరాపే దినోత్సవం సందఠరేగా జెండా ఆవిష్కరణ చేసినందుకు సంతోషంగా ఉందని, పద్మశ్రీ మందక ృష? మాదిగ జాతికి ఎనలేని క ృషి చేశారన్నారు. అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో సామజిక అంశాలపై పోరాడి, విజయం సాధించిన ఘనత మంద క ృష? మాదిగకు దక్కుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడంతో పాటు, మందక ృష?కి పద్మశ్రీ రావడం శుభ సూచికమన్నారు. సమాజంలో అందరి కోసం పోరాడిన వ్యక్తి అని,మందక ృష? మాదిగ ఆలోచన విధానంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాదిగ దండోరా తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఇన్చార్జిలు,గడ్డం నాగేశ్వరరావు, మంద అనిల్, గాజులపల్లె గ్రామ అధ్యక్షులు మేకల రవి క ృష? , గడ్డం ఈశ్వరయ్య మాదిగ. పోలూరు బాలరాజు, దుర్గా, ఈది నరసింహ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# మా ఊరి రహదారిని బాగు చేయండి సారూ!

**ఆర్ అండ్ బి మంత్రికి చిన్నవెంతుర్ల గ్రామస్తుల వినతి**

మైలవరం జులై 7 పల్లె వెలుగు కడప జిల్లా మైలవరం మండలం చిన్న వెంతుర్ల, నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం పెద్దవెంతుర్ల గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు గుంతల మయంగా మారి అద్వాన్నంగా తయారైందని, దీనికి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించాలని చిన్న వెంతుర్ల గ్రామస్తులు రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కోరారు. సోమవారం మధ్యాహ్నం జమ్మలమడుగు ఆర్ అండ్ బి అతిథి గ ృహంలో మంత్రిని కలిసిన వీరు రహదారి సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. కేవలం మూడు కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ రహదారిపై వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయని, కొత్తరోడ్డు వేయకున్నా కనీసం మరమ్మత్తు చేయించాలని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా రహదారులకు మరమ్మత్తులు చేశారని, ఎందుకో చిన్నవెంతుర్ల రహదారిని మాత్రమే మరచిపోయారని వారు మంత్రికి గుర్తు చేశారు. ప్రజల సమస్యను ఆలకించిన మంత్రి గ్రామస్తుల ముందే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వీలైనంత త్వరలో రహదారికి మరమ్మత్తులు చేయాలని సూచించారు. మంత్రికి వినతి పత్రం అందజేసిన వారిలో చిన్న వెంతుర్ల గ్రామ మాజీ సర్పంచ్ కోటా వెంకట శివరామిరెడ్డి, రేషన్ డీలర్ బూరుగుల భాస్కర్ యాదవ్, సామాజిక కార్యకర్త బండల చిన్న మహమ్మద్ తదితరులు ఉన్నారు.



# వనిపెంట లోని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

## ఏఐ ఎస్ యు డిమాండ్లు

**మైదుకూరు జూలై 7 పల్లె వెలుగు** కడప జిల్లా మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో వరుస గా విద్యార్థులను టీచర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిలభారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల రీఓపెనింగ్ నుండి విద్యార్థులను టీసీలు ఇచ్చి బలవంతంగా ఇంటికి పంపించడం వారిని మానసికంగా ఇబ్బంది పెట్టడం మెనూ సక్రమంగా అమలు చేయకుండా ఉన్నటువంటి ప్రిన్సిపాల్ పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఈరోజు గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఆత్మహత్య కు పాల్పడిన బయాలజీ టీచర్ జ్యోతి అంతేకాకుండా అనేక సమస్యల సుడిగుండంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కారణంగా తయారైందని వారి సందర్భంగా తెలియజేశారు ఈరోజు పాఠశాలలో జరిగిన సంఘటన ఆధారంగా అక్కడ పనిచేస్తున్న టీచర్ ఏ బాధితురాలు చెపుతున్న విషయం ఏమిటంటే గురుకుల పాఠశాలలో బయాలజీ టీచర్గా పనిచేస్తున్నాను8 సంవత్సరాలు నుండి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉద్యోగాన్ని నిర్వహిస్తున్నానుజూన్ 2025 నుండి స్కూల్ ప్రిన్సిపల్ నిర్మల నన్ను వేధిస్తున్నారు టార్చర్ చేస్తున్నారునాకు మూడు నెలల పాప ఉంది.. అయినా నేను అన్ని క్లాసెస్ హాజరై విధులు నిర్వహిస్తున్నా మరణానికి కారణం ప్రిన్సిపల్ మేడం నిర్మలబయాలజీ సరిగా చెప్పలేను అని నామీద నిందలు వేశారు.. నేను చెప్పనప్పుడు ఆరు సెక్షన్లు ఎందుకు ఇచ్చారుస్కూల్లో జరిగే విషయాలను నేను బయటికి చెప్తున్నాను అన్న అనుమానంతో నన్ను వేధిస్తోందినాతో మాట్లాడే నా ఉపాధ్యాయ స్నేహితులు నాతో మాట్లాడకుండా ప్రిన్సిపల్ మేడం దూరం చేసింది.నా స్నేహితులతోనే నాకు మేము ఇవ్వమని చెప్పి అవమానపరిచిందిఆ అవమానాన్ని భరించలేక సూసైడ్ చేసుకోవాలని నిర?యించుకున్నా మరణం తర్వాత నా కుటుంబానికి నా పిల్లలకి పూర్తి బాధ్యత ప్రిన్సిపల్ నిర్మలపాఠశాలలో ఇంకా చాలా దారుణాలు జరుగుతున్నాయి కానీ రాసే అంత శక్తి నాకు లేదుపాఠశాలలో ప్రిన్సిపాల్ కు నచ్చని టీచర్లను తొలగిస్తుంది.. లేనిపోని రూమర్స్ క్రియేట్ చేస్తుంది.. పిల్లలతో బ్యాడ్ గా లెటర్స్ రాయిస్తుందివిచారణకు వచ్చిన అధికారులు ప్రిన్సిపల్ మాటలను నమ్మి నిజాలను తేల్చకుండ వెళ్లిపోతున్నారునిజానికి స్కూల్లో జరిగేది ఒకటి బయట కు కనిపించేది వేరుగా ఉందిస్కూల్లో ప్రత్యేక వంటలు చేయించుకుని తినటం నిజమే మా సెక్రెటరీ మేడంకు డిఎస్



మేడంకు ఈ విషయాలు తెలియద్దు అని విద్యార్థులను వంట మనుషులను టీచర్లను బెదిరిస్తున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి గురుకుల పాఠశాల విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళన చేస్తామని సందర్భంగా తెలియజేస్తున్నాము

# సుపరిపాలన గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల ఎల్కే తండా గ్రామం నందు ఎమ్మెల్యే శ్రీమతి చరిత రెడ్డి గారి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సుపరిపాలనలో కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వంఏర్పడిన తర్వాత ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కార్యక్రమం కల్పిస్తూ వారికి కరపత్రాలు పంచుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్న గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రంగస్వామి నాయక్, బాలాజీ నాయక్,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# ఫారెస్ట్ పర్మిషన్ లేకుండా చెట్లను నరికి అమ్ముకున్న ప్రిన్సిపల్ పై కేసు నమోదు చేయాలి..

## వెల్లాల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి విధుల నుండి తొలగించాలి...

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...

**కడప జిల్లా ఇన్చార్జ్ జూలై 7 పల్లె వెలుగు** స్థానిక కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని స్పందన నందు కలెక్టర్ విభాగంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో



వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జగన్, లింగమయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం 2002 ప్రకారం భూమి, నీరు, మరియు చెట్లను పరిరక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది, అయితే రాజుపాలెం మండలం వెల్లాల అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసమ్మ గారు పాఠశాల ఆవరణంలో గత 23 సంవత్సరాలుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పెరుగుతున్న ఐదు రాగి చెట్లు ఒక వేప చెట్టును ఎటువంటి ఫారెస్ట్ పర్మిషన్ గాని రెవెన్యూ పర్మిషన్ గాని తీసుకోకుండా చెట్లను కొనుగోలు చేసే వారితో ఒప్పందం కుదుర్చుకొని దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే చెట్లను విక్రయం జరిపి సొమ్ము చేసుకున్నారు, అవి వేటికీ అడ్డం లేకపోయినప్పటికీ చెట్లను నరకవలసిన అవసరం ఏముందని వారు విమర్శించారు, తక్షణమే అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసమ్మ గారు అక్రమంగా చెట్లను నరికించి విక్రయం జరిపిన విషయంపై వీటిలో ఎవరెవరు భాగస్వామ్యం ఉన్నారు అనే కోణంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాల్టా చట్టం 2002 సెక్షన్ 35(3), వాల్టా రూల్స్ 2004 సెక్షన్ 26(2) ప్రకారం కేసు నమోదు చేసి ఆమెను విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఆర్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారు తెలియజేశారు...

# చదువుల పండగ మెగా పీటీఎం 2.0ని విజయవంతం చేయండి



**ప్రొద్దుటూరు జూలై 7 పల్లె వెలుగు** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 10న నిర్వహించబోయే మెగా పీటీఎం 2.0 (పేరెంట్ టీచర్ మీటింగ్)ను విజయవంతం చేయాలని కోరుతున్నాను. రాజకీయాలకు అతీతంగా బడుల బలోపేతమే లక్ష్యంగా, సమగ్ర విద్యా వికాసం కోసం ఈ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాం. సీఎం వస్తున్నారనో, మంత్రి వస్తున్నారనో అందరూ ఒకే పాఠశాలకు వెళితే..మీ వూరు, మీ వీధి పాఠశాలలో చరిత్రలో నిలిచిపోయేలా జరిగే చదువుల పండుగకు మీరు దూరం అవుతారు. అందుకే తప్పనిసరిగా మీ పరిధి స్కూలులోనే జరిగే పీటీఎంకి ఏ రాజకీయ పార్టీని ప్రతిబింబించే రంగు దుస్తులు, జెండాలు ధరించకుండా తప్పనిసరిగా హాజరు కావాలి. స్కూలు టీచర్లు, తల్లిదండ్రులు,ఎంఎస్సీలు, దాతలు, పూర్వవిద్యార్థులు అందరితో కలిసి స్నేహపూర్వక వాతావరణంలో చదువుల పండుగ విజయవంతానికి మీ వంతు సహకారం అందించాలి. గిన్నిస్ రికార్డుల్లో నమోదయ్యే ఈ మెగా పీటీఎం 2.0లో మీ అందరి భాగస్వామ్యం తప్పనిసరి. మనమంతా జూలై 10న బడుల వైపు మరో అడుగు వేద్దాం. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం.

# సూపర్ సిక్స్ తో ప్రతి ఇంట్లో సంతోషాలు





## వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు.

## ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి వైకాపా నాయకులకు కళ్లకు కనిపించడంలేదా.

## గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు భ్రష్టుబట్టించారు.

## సమర్థ వంతమైన నాయకుడు మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం.

**ఆదోని పల్లె వెలుగు జూలై 7** ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వినాయక నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ అబ్జర్వర్ ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అధ్యక్షతన నాల్గవ రోజు పట్టణంలోని 19 వార్డులో సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రం సమగ్రాభివ ృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లను సంవత్సరానికి రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది లబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని,16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వాటి పరీక్షలు పూర్తిచేశామని, మరి కొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, రూ.4 వేలు వ ృద్ధాప్య , వితంతు పింఛన్లు అందిస్తున్నామని, రూ. 6 వేలు దివ్యాంగ పంఛన్లు, రూ.10 వేలు డయాలసిస్ రోగులకు అందిస్తున్నామని, మంచానికే పరిమితమైన వారికి రూ.15 కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేయడం జరుగతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వా 19వ వార్డు ఇంచార్జ శ్రీనివాస్ ఆచారి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి,గుడిసె క ృష?మ్మ, ఫక్రుద్దీన్, బుద్ధారెడ్డి వాల్మీకి తిమ్మప్ప, పాడేగల అయ్యన్న, యువ నాయకులకు భూపాల్ చౌదరి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి ఆరెకల్ రామక ృష?,అప్సర్ భాషా, నీలకంఠప్ప ,చాంద్ భాషా,రవి మరియు బూత్ క్లస్టర్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రరాష్ట్ర అభివ ృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం.

## సోషల్ మీడియా ప్రతినిధి బత్తుల సుభద్రమ్మ..



పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కె.బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమంలో కె.బొల్లవరం టీడీపీ నాయకురాలు గడివేముల క్లస్టర్ ఇంచార్జ్ శ్రీమతి బత్తుల సుభద్రమ్మ గారిలి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి ప్రవేశ పెట్టబోతున్న సందర్భంగా ఇదొక మంచి వరం రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివ ృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివ ృద్ధి కోసం నిరంతరం తన దైన పద్ధతిలో కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిగ్రామ టీడీపీ అధ్యక్షులు బత్తుల ప్రతాప రెడ్డి గారు, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు తలారి బాలచంద్రుడు గారు, బూత్ ఇంచార్జిలిలు మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

# విద్యుత్ ఘాతంతో పూరి గుడిసె దగ్ధం.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని సచివాలయం 2వద్ద విద్యుత్ ఘాతంతో పూరి గుడిసె దగ్ధమైంది. సోమవారం రాత్రి గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. నల్ల బోతుల పెద్ద కులాయి కుటుంబ సభ్యులతో అనంతపురం జిల్లా గూగూడు కుళాయి స్వామి దర్శనార్థమై ఆదివారం వెళ్లారన్నారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ ఘాతంతో మంటలు చెలరేగి పూరి గుడిసె పూర్తిగా కాలి బూడిదయ్యిందని,గుడిసెలో ఉన్న నిత్యవసర సరుకులు, బట్టలు, టీవీ, బీరువా, ఇతర వస్తువులు కాలి పోయాయని తెలిపారు.ఆ సమయంలో స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం లేదన్నారు. కులాయి అనే వ్యక్తి పశువులు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు.



# పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 7** రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని గుడికల్, కడివిల్లా గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.

సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%్గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు



అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి, %ూావీ% లింగన్న, %యూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ను వెంటనే ఏర్పాటు చేయాలి ఉపాధ్యాయులు సంఘం యుటిఎఫ్ డిమాండ్




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 7** ఎమ్మిగనూరు యుటిఎఫ్ కార్యాలయంలో ఉద్యోగుల,ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దావీదు,జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు,కౌలన్న రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లప్ప డిమాండ్ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఉద్యోగులకు ఆర్థికపరమైన అంశాలైన పిఆర్సి,డిఏ,సరెండర్ లీవ్ బకాయిలు, రిటైర్మెంట్ అయిన వారికి గ్రాడ్యూటీ చెల్లించలేదని తెలిపారు.ప్రభుత్వం పిఆర్సి కమిషన్ను వెంటనే ఏర్పాటు చేయాలని పిఆర్సీ అమలు లోపు 30% మధ్యంతర భృతిని చెల్లించాలని,పెండింగ్లో ఉన్న డీఏ లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేయాలని,యాప్ ల భారాన్ని,బోధనేతర పనులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని డీఎస్సీ ఫలితాలు వెంటనే ప్రకటించి,నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజు, రామాంజనేయులు మండల నాయకులు చంద్రపాల్, నీలి నాగరాజు, లక్ష్మన్న,శివకుమార్, ప్రశాంత్ భూపాల్,గురుస్వామి, ప్రసాద్,నరసింహులు,సీనియర్ నాయకులు మల్లారి నాగరాజు,మాదన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల పండుగలో మాదిగ వెంకట రాముడు పై బోయలు దాడి చేస్తే ఇంతవరకు ఎస్సీ ఎస్టీ కేసు కట్టలేదు



**పెద్ద కడుబూరు పల్లె వెలుగు జూలై 7** కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం హెచ్ మురవణి గ్రామంలోని 6 -7- 2025 వ తేదీ సాయంత్రం 4 గంటల 20 నిమిషాల సమయం నందు గ్రామంలో బోయలు అలయ బలయ ఆడుతుండగా ఆ అలయ బలయాను చూడడానికి ఆ గ్రామానికి చెందిన మాదిగ సిందాల వెంకటరాముడు వెళ్తే ఆ గ్రామా బోయ కులస్తులు బోయ వీరేష్,బోయ లసుముడు లు కులవివక్షత,అంటరానితనం, చూపించి,మా ఏరియాలోకి వచ్చి చూసే అంత మొనగాడు అయితివా అని, కుల అహంకారంతో మూకుమ్మడిగా మాదిగ వెంకట్ రాముడు పై దాడి చేయడం హేయమైన చర్య అని నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి బాధితుని పరామర్శించి అన్ని మూల కోణాల తెలుసుకొని ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వెంటనే ముద్దాయిలైన బోయ వీరేష్, బోయ లసుముడు లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు 24 గంటల్లో నమోదు చేయలేకపోతే భారీ ఎత్తున ధర్నాలు చేస్తూ, ఈ కర్నూలు జిల్లాలోని బోయల ఆధిపత్యం ఎక్కువ అయి మొన్న లక్ష్మీనారాయణ హత్య, నిన్న ధనపురం సర్పంచ్ చంద్రశేఖర్ మరియు చట్నీహళ్లి మాదిగలపై దాడులు నేడు మురవణి వెంకటరాముడు పై వివక్షత దాడి జరగడం ఈ దేశానికి ఒక గొడ్డలి పెట్టులాంటిది. రాబోయే రోజుల్లోనూ బోయలు ఇలాంటి ఆగత్యాలు మానుకొని పరస్పరంగా కలిసి మెలిసి ఉంటూ అభివ ృద్ధిలో నడవాలి తప్ప ఇలా నిరంతరం క్రైమ్ కు పాల్పడం సబబు కాదు. అదేవిధంగా బోయలకూడా ఎస్టీ జాబితా కావాలని కోరుతున్నారు ఇలాంటి ఆగత్యాలు చేస్తే మీకు ఎస్టీ జాబితా ఎవరిస్తారని హెచ్చరించడం జరిగింది. మురవణి వెంకటరాముడు పై జరిగిన అగత్యాన్ని ఖండిస్తూ న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్న మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ జై భీమ్ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అబ్రాహాము,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షురాలు కదిరికోట పద్మక్క జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు గుంటేప్ప జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జ్ కదిరికోట రాజు,నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడూరు మండల అధ్యక్షులు ఆదాము మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల నాయకులు రాజకుమార్ ప ృథ్వి, ప్రభాకర్, ఆనంద్ మురవణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల పండగ వేడుకలలో గాయపడిన కుటుంబానికి అండగా ఉంటా

### వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులు వై, ప్రదీప్ రెడ్డి,



కర్నూలు జిల్లా పెద్ద కడుబూరు మండలంలో హెచ్ ,మురవణి గ్రామంలో మొహరం వేడుకల్లో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన యువ నేత వై ప్రదీప్ రెడ్డి .**వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూ ఇవ్వటం జరిగింది.** రాంపురం రెడ్డి సోదరుల కుటుంబం కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి గ్రామ సర్పంచ్ దేవదానం, హనుమాపురం పెద్దయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు





## భారతీయ చరిత్రలో చారిత్రాత్మక ఉద్యమం దండోరా

### - డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి, రచయిత



**పల్లెవెలుగు/ జహీరాబాద్ :** జహీరాబాద్ పట్టణ కేంద్రంగా అబ్రహం మాదిగ సమన్వయంతో,ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక రాభసా గ ృహం నందు ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్,కే. మాణిక్ రావ్ గారు శాసనసభ్యులు జహీరాబాద్ గారు,వై నరోత్తం ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ గారు, మాట్లాడుతూ భారతీయ సామాజిక ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చారిత్రాత్మకమైనదనీ, సామాజిక విప్లవాల సూర్యుడుగా పద్మశ్రీ మందక ృష? మాదిగ యుగ పురుషుడుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. మాదిగ జాతికి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో నిలిచిపోయారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వ ృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు. వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆవిరావేం పద్మశ్రీ మందక ృష? మాదిగ జన్మదినం ఒకే రోజు కావడంతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ,బిఆర్ఎస్, సిపిఐ, యంఐయం, డిఎస్పి పార్టీ నాయకులకు సన్మానీచడం జరిగింది. నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువత జిల్లా అధ్యక్షులు,రాందాస్ మాజీ జడ్పీటీసీ, నర్సి%శీ%ములు సుధీర్ బండారి, అత్తర్ అహ్మద్, జ్యోతి పండాల మహిళా మోర్చా జిల్లా నాయకురాలు,ప్రేమ్ దాస్ జాషువా స్టడీ ఫారం,మహేందర్ డి ఎస్ పి జిల్లా అధ్యక్షులు, వరాల్ అరుంధతి సంగం, జైరాజ్, సుధాకర్, శివకుమార్, స్వామిదాస్, యిర్మీయా, ప్రకాష్,దేవదాస్ గుంజెటి, మోజెస్, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫారం జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సి%శీ%ములు రాయికోటి, ఇజ్రాయెల్ బాబీ, అజయ్, తుల్జారాం,కవేలి క ృష?, సుందర్, అనిల్, సుకుమార్, ప్రశాంత్, మధు, సురేష్, జైరాజ్ మాదిగ ,నిర్మల్, టీంకు, మైకేల్, పద్మారావు,సుదీష్, దయానంద్,ప్రభాకర్, శివప్ప, బండి మోహన్, ప్రతాప్,శంకర్,లావన్, సందీప్, జాన్సన్,మనోజ్, పవన్, సుదర్శన్,మోహన్, పుటరాజ్ తదితరులు పాల్గొన్నారు

## నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి:** నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానింలస్తున్నారని, ఈ నోటిఫికేషన్ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు %ష్ట్రజూం://ఋజశీఋఋ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. అర్హతలు విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి.2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి.2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు.ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు. పరీక్షా నిర్వహణ తేదీ: డిసెంబర్ 13, 2025 విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సమాచారం కొరకు 9110782213,7993263431హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూరి?మ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మ ృతి



**జూలై 7 పల్లె వెలుగు దినపత్రిక**.నాగారం: ద్విచక్ర అదుపుతప్పి వ్యక్తి మ ృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ జూడియో ముందు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నారపల్లి కి చెందిన షేక్ బాసిత్(44), స్నేహితుడు స్వామి (32)తో కలిసి నారపల్లి నుంచి పనుల నిమిత్తం నాగారం వెళ్లే రహదారిలో వెళ్లుచుండగా సత్యనారాయణ కాలనీ వద్ద కు రాగానే వాహనం అదుపు తప్పి కింద పడటంతో వెనుక నుంచి వస్తున్న లారీ ముందు టైర్ ఎక్కడంతో వ్యక్తి అక్కడికక్కడే మ ృతి చెందగా, స్వామి స్వల్ప గాయాలయ్యాయి.

## దర్గాలో మొహరం పండుగ సందర్భంగా పీర్ల దేవుళ్లను దర్శించుకున్న దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజ్



**నందవరం పల్లె వెలుగు జూలై 7** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం లోని కోట వీధిలో ప్రసిద్ధిగాంచిన దర్గాలో మొహరం పండుగ సందర్భంగా వెలిసిన పీర్ల దేవుళ్లను దర్శించుకున్న దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ ఆలయ పెద్ద చాంద్ తాత గురురాజ్ దేశాయ్ ని శాలువ మరియు పూలమలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రామన్న గౌడు, అబ్దుల్, హనుమన్న, నాగరాజు, జగన్నాథ, షబ్బీర్, మినల్లా, గని, బజారి మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వెంకటరాముడు పై దాడి చేసిన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 7** పెదకడూరు మండలం మురవనిగ్రామంలో దళితులపైన దాడి చేసినటువంటి వారి పైన ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమంలోమండల అధ్యక్ష ,కార్యదర్శులు, ఎస్ తిమ్మన్న, చిన్నప్పలు మాట్లాడుతూమొహరం సందరరేగా అలాయ్ భలే ఆడేటువంటి తరుణంలో, సిందాల వెంకటరాముడు చూడడానికి పోయేటువంటి సందరరేలో అక్కడున్నటువంటి బోయ , వీరేష్, బోయ లసుముడు కలిసి అక్కడికి వచ్చినటువంటి వెంకటరాముడు పైన దురుసుగా ప్రవర్తించి కులము పేరుతో దూషించి అతను పై దాడి చేయడం జరిగింది, అలా దాడి చేసినటువంటి వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో సిద్ధపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల ఆంతోని, కేవీపీస్ నాయకులు, ఎం ఆనంద్ రావు,రాజా రమేష్, సుమాల రాజు, గుండప్ప, సోగనూరు రాముడు, అరుణ్, పుల్లల బాబు తదితరులు పాల్గొన్నారు

## వైకాపా పాలనలో ప్రజలకు చేసిందేమిలేదు ఇంటింటా సూపరిపాలనతో తొలి అడుగు

### తల్లికి, చెల్లికి మోసం చేసిన మాజీ సీఎం జగన్ నేడు మోసం గురించి మాట్లాడుతున్నారు , కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ బీటి నాయుడు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 7** గత వైసీపీ పాలనలో ప్రచారం తప్ప ప్రజలకు చేసిందేమిలేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ బీటి నాయుడులు అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని 30వ వార్డులో వారు పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించడంతోపాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం అమలుతో ప్రతి ఇంట్లో ఆనందం తట్టుకోలేకపోతున్నారని, దీన్ని జీరి?ంచుకోలేక మాజీ సీఎం జగన్, వైసిపి నాయకులు కేవలం విష ప్రచారం చేస్తున్నారన్నారు. తల్లికి చెల్లికి మోసం చేసిన మాజీ సీఎం జగన్ నేడు మోసం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తల్లికి వందనం పథకం పదివేల కోట్లు విడుదల చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా పట్టణానికి 24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, టిడిపి కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అడ్డంకులను అదిగమించి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.

**చుక్కా రమేష్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీ పై సమగ్ర విచారణ జరిపించాలి**

**పత్రికా స్వేచ్ఛను, నిరసన తెలిపే స్వేఛను హరించే హక్కు మీకెవరిచ్చారు అంటూ ప్రశ్నించారు**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి:** చల్వాయి గ్రామ వాస్తవ్యులు చుక్కా రమేష్ ఆత్మహత్య చేసుకునేలా తనని మానసికంగా ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపడం జరిగిందన్నారు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ములుగు నియోజకవర్గంలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళలో జరిగిన అవకతవకలపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన చల్వాయి గ్రామ వసతి యువకుడు చుక్కా రమేష్ ను కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పోలీస్ అధికారులు వేధింపులకు గురి చేయడంతో చుక్కా రమేష్ హత్మహత్య చేసుకుని చనిపోగా, చుక్కా రమేష్ ఆత్మహత్యను ప్రభుత్వ హత్య గా భావించి అందుకు కారకులైన వారిని శిక్షించాలంటు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ పిలుపు నివ్వగా నేడు బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్ట్ చేస్తున్న పోలీస్ అధికారుల అడ్డంకులను ఆదిగమించి ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని చెప్పి పేరుతో పేద ప్రజలను ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం పై యువకుడు చుక్కా రమేష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అతను ఆత్మహత్య చేసుకునేలా కాంగ్రెస్ కార్యకర్తలు,పోలీస్ అధికారులు వేధింపులకు గురి చేస్తే అతను ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది.అదే విదంగా ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళ పంపిణిలో అవకతవకలపై శ్రీకాంత్ రెడ్డి అనే మీడియా మిత్రుడు ప్రశ్నిస్తే అతని పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.అదే విదంగా చుక్కా రమేష్ మరణానికి వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే మా బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి మా యొక్క హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నారు.పోలీసు అధికారులు కూడా ఏక పక్షముగా వ్యవహరించ వద్దు అని కాంగ్రెస్ పార్టీ ర్యాలీ కార్యక్రమానికి పర్మిషన్ ఇచ్చి, బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి ఎందుకు ఈ అడ్డంకులంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెకు సిపిఐ ఎంఎల్ లేబరేషన్ మద్దతు



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి**: టేకుమట్ల మండలం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 9న జరగనున్న దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ విజ్ఞప్తి చేశారు.మోడీ ప్రభుత్వం గత 11. సంవత్సరాల నుండి కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లను ఏర్పాటు చేయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.మోడీ పాలన పెట్టుబడి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ ఆదానీ అంబానికి అమ్మేస్తున్నారని మండిపడ్డారు.ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని కార్మికుల హక్కుల సాధన కోసం రైతుల సంక్షేమం కోసం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను ఈనెల 9న జయప్రదం చేయాలని సంఘటిత అసంఘటిత కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు మేధావులు విద్యావంతులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనిదినాన్ని అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కొమ్ము కాయడం తప్ప మరొకటి కాదు తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం చేస్తుండ్లు...

**- కన్నెపల్లి మోటార్లతో వరద ప్రవాహాన్నిఎత్తిపోయచ్చు**

**- ఈ ప్రాంత రైతుల గోసను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే**

**- సర్కారు స్పందించకపోతే పోరాటం తప్పదు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి**: వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని కన్నెపల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశమున్న రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసి, రైతులను మోసం చేస్తుందని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుహౌజ్ ను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు వేసి నీటి నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటినీ ఎత్తిపోసే అవకాశముందని అన్నారు. జులై 7 వచ్చిన వర్షాలు లేకపోవడంతో గోదావరి పరిహాక ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారూ మడులు అలికే పరిస్థితులు కనబడడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను రేవంత్ సర్కార్ తో కలిసి స్థానిక శాసనసభ్యుడు శ్రీధర్ బాబు నిర్లక్ష్యం చేశారన్నారు. మంథని ఎమ్మెల్యే గద్ద తన పిల్లలను తానే చంపుకుని తిన్న చందంగా మంథని ప్రజల పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్లను నీరు లేక ఎండిపోతున్న ద ృశ్యం కనబడుతుందన్నారు. భూగర ్జలాలు వట్టిపోయాయని, మత్స్య సంపాదకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. హరీష్ రావు చెప్పినట్టు గోదావరిలో ప్రస్తుతం ఉన్న నీటిని కన్నె పెల్లి మోటార్ల ద్వారా వాడుకోవచ్చని ,వాటిని వినియోగిస్తే తెలంగాణకు సుమారు 15 జిల్లాలకు నీరు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి మోటర్లు ఆన్ చేసి నడిపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదన్నారు. ఆయన వెంట నాయకులు మోహన్ రెడ్డి ఉన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి**: ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం ఉదయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ పద్ధతిలో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగాణంలో ఉన్న వేదాశీర్వచన మండపంలో ఎమ్మెల్యేకు పండితులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ అధికారులు, ప్రోటోకాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి**: మహిళలు ఆర్థికాభివ ృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర?యించారని తెలిపారు.మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అదుతే వేదిక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు.జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ,ఆర్థికాభివ ృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ ్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివ ృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల క ృష?, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులకు పెత్తనం..

## మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ నాయకుల కోసం పనిచేస్తున్నారా ?

### మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్





**జులై 7 పల్లె వెలుగు దినపత్రిక** నాగారం మున్సిపాలిటీలో పెత్తనం అంతా అధికార పార్టీ నాయకులదే అని, ప్రభుత్వం మాది, పెత్తనం మాదే అన్న విధంగా నాగారం మున్సిపాలిటీలో పరిస్థితులు నెలకొన్నాయని, కనీసం వార్డు మెంబర్ కూడా కానివారికి మున్సిపల్ అధికారులు ప్రాధాన్యతనిస్తూ అధికారిక కార్యక్రమాలలో పాల్గొననిస్తున్నారని మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల కోసం పని చేస్తున్నారని, అర్హత లేని వారిని అధికారిక కార్యక్రమాలలో పాల్గొనేలా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కమిషనర్ తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.

## ప్రజావాణి లో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ కృషి చేయాలి భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ప్రజావాణికి వివిధ సమస్యలతో వచ్చిన 18 మంది బాధితులను స్వయంగా కలిసి వారి ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను వెంటనే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం లేకుండా, పైరవీలకు లోనుకాకుండా స్వచ్ఛందం గా పోలీసు సేవలను వినియోగించుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా వీలైనంత త్వరగా న్యాయం అందించాలని పేర్కొన్నారు.

## టీటీడీ మరో కీలక నిర్ణయం.. ఇకపై శ్రీవారి భక్తులకు 'పుస్తక ప్రసాదం'

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల కోసం మరో బ ృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు లడ్డూ ప్రసాదంతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచేందుకు 'పుస్తక ప్రసాదం' అందించాలని నిర?యించింది. ఈ మేరకు టీటీడీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్ (హెచ్‌డీపీపీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహత్యాలు, ఇతర దేవతామూర్తుల స్తోత్రాలు, భజనలు, పవిత్ర గాథలు, భగవద్గీత వంటి పుస్తకాలను భక్తులకు అందించనున్నారు. దాతల నుంచి అందే విరాళాలతో ఈ పుస్తకాలను ముద్రించి, పంపిణీ చేయాలనే అంశాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలిస్తున్నారు.

## ఢిల్లీ పర్యటనకు వెళుతున్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ఆయన హస్తిన వెళ్తున్నారు. వివరాల్లోకి వెళితే, ఈ నెల 14వ తేదీన, అంటే వచ్చే సోమవారం సాయంత్రం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరనున్నారు. తన పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర ప్రభుత్వంలోని పలువురు ముఖ్యులతో సమావేశం కానున్నారు. ప్రధానంగా కేంద్ర హోం శాఖ, ఆర్థిక శాఖ, జలశక్తి శాఖల మంత్రులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అవుతారు. ఈ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాధాన్యత అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ ముగ్గురు కీలక మంత్రులతో పాటు, మరికొందరు కేంద్ర మంత్రులను కూడా చంద్రబాబు కలిసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాల సమాచారం.

# ఔషధ మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో మేలు

**ఆరోగ్యకర గ్రామ సమాజం వైపు అడుగులు**

**డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు**

**పరశురాంపల్లిలో మొక్కల పంపిణీ**

**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి** :ఔషధ మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యకర గ్రామ సమాజం వైపు అడుగులు వేయడం జరుగుతుందని డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని పరశురాం పల్లి గ్రామంలో ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ప్రక ృతితో ఆరోగ్యం మీ ఇంట్లోనే అనే నినాదం లో భాగంగా ,ప్రక ృతి పరిరక్షణతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో పరశురాం పల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఔషధ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో మన జీవనశైలి వేగంగా మారిపోతున్నదని రసాయనాల వాడకం పెరిగిన కొద్దీ ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. అలాంటి సమయంలో ప్రక ృతితో మమేకమవడం, ఇంట్లోనే సహజమైన ఆరోగ్య పద్ధతులను అనుసరించడం ఎంతో అవసరమని తెలిపారు, ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో కనీసం ఐదు, ఆరు రకాల మొక్కలు ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా ఉసిరి, కరివేప, మునగ చెట్టు, నిమ్మ మొక్కలను గ్రామస్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రక ృతి వైద్యం ఆరోగ్యానికి మార్గదర్శి ప్రక ృతి వైద్యం అనేది శరీరాన్ని స్వయంగా స్వస్థతకు తీసుకెళ్లే ప్రక్రియ అని ఇది పంచభూతాల ఆధారంగా పనిచేస్తుందని భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం. ఈ మూలకాలను సమతుల్యంగా ఉంచడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచవచ్చన్నారు



తులసి, అల్లం, మిరియాలు వంటి సహజ పదార్థాలతో కషాయాలు తయారు చేసి తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గ వంటి సాధారణ సమస్యలకు ఉపశమనం ఇస్తాయని తెలిపారు మొక్కలతో పాటు వాటివల్ల ఆరోగ్య ప్రయోజనాలపై తెలియజేసారు.మొక్క పేరు ఉపయోగాలు ఉసిరి రోగనిరోధక శక్తిని పెంచుతుందని విటమిన్ సి సమ ృద్ధిగా ఉంటుందని కరివేప జీర?క్రియకు సహాయపడుతుందనిచర్మ సమస్యలకు ఉపశమనం మునగ చెట్టు పోషక విలువలతో నిండిన ఆకులు, కీళ్ల నొప్పులకు ఉపశమనం నిమ్మ శరీర డిటాక్స్, జలుబు నివారణ, రుచికరమైన ఆహారంలో భాగం అని వివరించారు.ఈ కార్యక్రమం పట్ల గ్రామస్థులు ఎంతో ఉత్సాహంగా స్పందించారని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని మన ఆరోగ్యాన్ని మనమే సంరక్షించుకోవాలని గ్రామస్థులు పేర్కొన్నారు.ప్రతి ఇంట్లో ఇలాంటి మొక్కలు ఉంటే, ప్రతి ఇల్లు ఆరోగ్యం బాగుంటుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం విజయవంతంగా చాటింది. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు కట్కూరి తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని భవిష్యత్ కోసం ప్రతిజ్ఞ చేద్దాం మంత్రి సీతక్క

**మామిడి మొక్కను నాటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క**



**ములుగు జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించిన వనమహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితే ప్రాణవాయువు పెరుగుతుంది, గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగవుతాయి, అందుకే ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని మంత్రి పేర్కొన్నారు.పచ్చని భవిష్యత్ కోసం ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిచ్చారు.ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటి పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ఏడాది 7 కోట్ల మొక్కలను నాటాలని తమ శాఖ టార్గెట్ పెట్టుకుందని తెలిపారు. ఈ టార్గెట్ ను చేరుకునేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మొక్కలు నాటేందుకు ఇప్పటికే రెండున్నర కోట్ల గుంతలు తీసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అయితే ఈ దఫా పచ్చదనం కార్యక్రమంలో ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 22 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే 19066 ఎకరాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇందులో 2083 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని..ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమ వివరాలను జిల్లాల వారిగా సమర్పించాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్లో ఇప్పటి వరకు 73.23 లక్షల మొక్కలు నాటినట్టు అధికారులు తెలిపారు. ఇది మొత్తం లక్ష్యంలో 17 శాతం అని పేర్కొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పల్లె వెలుగు న్యూస్ జూలై 7** ఖిల్లా ఘన్పూర్ మండల కేంద్రంలో ఈరోజు తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులుగా శివ ఉపాధ్యక్షులుగా పుష్ప కార్యదర్శిగా సాయి సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీలత శిరీష. సాయి తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మెంబర్స్ గా ఎన్నుకోవడం జరిగిం ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ మరియు స్టేట్ జనరల్ సెక్రెటరీ బెస్త యాదగిరి పాల్గొని భవిష్యత్తులో విద్యార్థుల లోపల ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీసి సన్మార్గంలో నడిచి వాళ్ళ హక్కులకై పోరాడి సమాజంలో ఉన్నతమైనటువంటి విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ లక్ష్యమని . ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## మాదారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**కడ్తాల్ జులై 7 (పల్లె వెలుగు దినపత్రిక)** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మక్త మాధారం గ్రామం లో %వీ=ూా% జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న బోల్గం నరేష్ గౌడ్ఈ సందర్భంగా మాదిగల హక్కుల సాధనకోసం %వీ=ూా% ఆవిర్భవించిదని,ఎమ్మార్పీఎస్ మాదిగలను ఏకతాటిపై నడిపిన తమ నేత పద్మ శ్రీ మందక ృష? మాదిగకు ఈ సందర్భంగా క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు, కార్యకర్తలు, ఎంఆర్పీఎస్ నాయకులు ,గ్రామస్థులతో కలిసి పాల్గొనడం జరిగింది

## తెలంగాణ జాగ ృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితను కలిసిన: తెలంగాణ జాగ ృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు - దారమోని గణేష్.



**నాగర్ కర్నూల్ జులై 7 (పల్లె వెలుగు దినపత్రిక):** జులై 17 రైల్ రోకో కు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి, అచ్చంపేట ,నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజక వర్గాల నుండి తెలంగాణ జాగృతి పూర్తిస్థాయిలో మద్దతును తెలియజేస్తూ... ఈరోజు హైదరాబాదులోని నందిని నగర్ తెలంగాణ జాగ ృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారిని కలిసి జూలై 17న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై రైలు రోకో పిలుపునిచ్చిన తెలంగాణ జాగ ృతికి మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మద్దతుగా రావాలని 42 శాతం విద్యలో,ఉపాధిలో, రాజకీయాల్లో అమలు పరచాలని దీనికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పైన వత్తిడిని పెంచే విదంగా రైలు రోకో చేపట్టి విజయవంతం చేసేందుకు కవిత అక్క పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగ ృతి జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, మాడుగుల వంశీ, శిరీష, శశికుమార్ ,క ృష? తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో మహిళా రైతు ఆత్మహత్యాయత్నం

**అడ్డుకున్న పోలీసులు**

**కోర్టు పరిధిలో ఉన్న భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని నిలదీత**

**ఊరుకొండ తహసిల్దార్ కార్యాలయంలో ఘటన**



**జడ్చర్ల/ఊరుకొండ: జూలై 7 పల్లె వెలుగు దినపత్రిక:** తమ భూమిని అక్రమంగా మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేదని పేర్కొంటూ బాధిత మహిళ ఆత్మహత్యయత్నానికి యత్నించింది ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండమండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగింది బాధితుల కథనం ప్రకారం మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కయితి శేఖర్ రెడ్డి కి గ్రామ శివారులో గల 220 సర్వే నెంబర్లు 3.39 ఎకరాల భూమి ఉంది ఈ పొలంలో పాలీహౌస్ నిర్మాణానికి గతంలో బెంగుళూరు రాయితీపై లోన్ తీసుకున్నారు కొంతకాలం తర్వాత ఆ లోన్ డబ్బులు వన్ టైం సెటిల్మెంట్ చేసుకొని కట్టారు అప్పట్లో బ్యాంకు తమ భూమి పత్రాలను రిలీజ్ చేసిందని ఆయన సదరు బ్యాంకు ఉద్యోగి అదనంగా డబ్బులు అడగడంతో ఇవ్వకపోవడంతో కట్టిన డబ్బులు వాపస్ ఇవ్వకుండానే వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు ఈ ఘటనపై తాము జిల్లా కోర్టులో కేసు వేసామని తెలిపారు కోర్టు పరిధిలో కేసు ఉన్న సమయంలోనే తమకు తెలియకుండా ఇతల పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేశారని దీంతో మరల కోర్టులో కేసు వేసినట్లే తెలిపారు ఈ క్రమంలో నే కోరుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడితో పాటు ఓ ఎంపీపీ మరో ఎకరాను ఇతరుల పేరిట చేయడానికి సోమవారం స్లాట్ బుక్ చేసుకున్నారు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కార్యానికి చేరుకున్నారని విషయం తెలుసుకున్న రైతు శేఖర్ రెడ్డి ఆయన భార్య శశికళ అక్కడికి వచ్చారు కోర్టు పరిధిలో ఉన్న తమ భూమిని ఎలా రిజిస్ట్ చేస్తారని తహసిల్దార్ తో వారించారు అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీఏ అని చెప్పుకుంటున్న వ్యక్తి బెదిరింపులకు పాల్పడడంతో మహిళ రైతు శశికళ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్యయత్నానికి యత్నించింది అక్కడే ఉన్న మాయలో పోలీసులు మహిళ రైతు నుంచి పెట్రోల్ డబ్బాలు లాక్కొని వారించారు తమ పొలంలో వేసిన పంటను కాంగ్రెస్ నాయకులు ఆదివారం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రజాపాలన అంటే ఇదేనా అని మహిళా రైతు కంటతడి పెడుతూ ఆవేదన వ్యక్తం చేసింది ఈ ఘటన మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది

## నల్లవాగు గ్రామపంచాయతీ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

**గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం 10 లక్షల ఎక్సే ఇవ్వాలి**

**పంచాయతీ కార్యదర్శి పైన కేసు నమోదు చేయాలి**

**ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి**

**నారాయణఖేడ్ జులై /7/ పల్లె వెలుగు** నల్లవాగు గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో నల్లవాగు గ్రామ పంచాయతి కార్మికుడు రాములు ఈరోజు నల్లలు తిప్పుతుండగా అక్కడే పడి అక్కడికక్కడే మ ృతి చెందాడు పని ప్రదేశంలో చనిపోయిన కార్మికుడికి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్రేషన్ ఇవ్వాలని కార్మికుడికి న్యాయం చేయాలని కార్మికుడికి అనేక సౌకర్యాలు ఉన్న నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు జీవిత కాలం తన వృత్తి గ్రామపంచాయతీ సేవ చేయాలని నిర?యం చేసుకున్న అతనికి ప్రభుత్వం అండగా నిలవాలి అన్నారు దీనిపట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించకుంటే ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆనంద్ అశోక్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు



# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 07 పల్లె వెలుగు ప్రతినిధి**: ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భజల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర?యించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టి ఎస్ ఎం ఐ డి సి,ఇరిగేషన్ పోలీస్,రవాణా,పంచాయతీరాజ్, భూగర్భజల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే అరెస్టుల

**జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు**

**అమ్రాబాద్ జూలై07 (పల్లె వెలుగు దినపత్రిక):** అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులను అమ్రాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది ఈ అరెస్టు కు నిరసనగా బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం హేమమైన చర్య నా %ూ% సోదరులకు ఇచ్చే ఇండ్లలో కేంద్రం వాటా రాష్ట్రం వాటా ఎంతనో మంత్రిగారు శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు ఈ ఇండ్లలో పారదర్శకత ఉండాలని నిరుపేద కుటుంబాలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్ బాత్క అరవింద్ యాదవ్ నోముల అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# నస్పూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**నస్పూర్ మండల కేంద్రంలోని ఊరు శ్రీరాంపూర్ లో గల ఎమ్మార్పీఎస్ జెండాని ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.**

**అనంతరం మంద కృష? మాదిగ జన్మదిన వేడుకల్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.**

**మంచిర్యాల బ్యూరో జులై 7, పల్లె వెలుగు** 1994 జులై 7న ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ సంఘం వివిధ జిల్లా మండల గ్రామాలకు విస్తరించి అనేక ఉద్యమాలకు, మాదిగ గూడాలలో ఒక ధైర్యంగా ఉదపేంచింది. ఈ సందరరేగా ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు మాట్లాడుతూ..... సమాజంలో ఉన్న అనేక అసమానతలను, రూపుమాపడం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాము. ఆ పోరాటాల ఫలితమే ఈరోజు సమాజంలో మాదిగ జాతికి దక్కిన గౌరవంగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా, అన్నదాత వర్గాల ప్రజల కోసం సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం కోసం వితంతువుల, వికలాంగుల పింఛన్లు పెంపుదల కోసం రేషన్ కోట పెంపుదల కోసం అట్రస్ కి చట్టాన్ని యధావిధిగా కాపాడుకోవడం కోసం ఇలా సమాజంలో అనేక పోరాటం చేసి విజయం సాధించిన ఘనత ఎమ్మార్పీస్ ఉద్యమానికి మందక ృష? మాదిగకి మాత్రమే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా అంటరాని కులంగా సమాజం చూసిన ఆ రోజుల్లో ఆ కులానికి గౌరవాన్ని తీసుకొచ్చి దేశ ప్రధాని వచ్చి వాళ్ళ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పే వరకు పోరాటం చేశారని మాదిగల పోరాటం ఎంత బలమైనదో అర్థం చేసుకోవాలి. సమాజంలో ఎవరికి అన్యాయం జరిగిన వారి న్యాయం కోసం పోరాటం చేసింది కేవలం దండోరా ఉద్యమం మాత్రమే అని సమాజం మొత్తం తెలుసుకోవాలి. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో దండోరా పాత్ర కీలకమైందని ఈ సమాజం మర్చిపోవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి గద్దల బానయ్య, కో ఇంచార్జ్ అట్కాపురం రాయమల్లు, నస్పూర్ అధ్యక్షులు బచ్చల రమేష్ ఉపాధ్యక్షులు, కొయ్యల శేఖర్ ప్రధానకార్యదర్శి,, కొయ్యల జీవన్ కార్యవర్గ సభ్యులు, మాదుగుల రాజం, ఎలుకటూరి రాజలింగు, ఇరికల్ల స్వామీ, ఇరికిల్ల శ్రీకాంత్, ప్రణయ్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బడుల బలోపేతానికి హై స్కూల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు భోజనం ప్లేట్లు బహూకరణ



**తలకొండపల్లి జూలై 7 (పల్లె వెలుగుదినపత్రిక):** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామపంచాయతీ హై స్కూల్ ప్రైమర్ స్కూల్ ప్రభుత్వ బడుల చేయూతగా చంద్రదాన ప్రభుత్వ బడులను చదివిన 2005/2006 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు వడ్డే శ్రీశైలం ఫైరింగ్ డిపార్ట్ మెంట్ రమేష్ ప్రవేట్ ఎంప్లై షరీఫ్ గారు అయ్యన శేఖర్ హెూటల్ నరసింహా గార్లు వారి మొత్తం బ్యాచ్ విద్యారిని విద్యార్థులు ప్రైమరీస్కూలు 53 మంది హైస్కూల్ 90 మంది పై చిలుకు స్కూలు విద్యార్థులకు భోజనం ప్లేట్లు బహుకరించడం జరిగింది ఈ సందరరేగా గ్రామ మాజీ సర్పంచ్ బక్కి కుమార్ మాట్లాడుతు గతంలో గ్రామంలో చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ బడుల బలో పేతనికి తమ వంతు సహాయం అందించాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరడం జరిగింది ఈ సందరరేగా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్చిన చేసినటువంటి తల్లిదండ్రులును అయ్యన గౌడ్ శివానందు అదేవిధంగా 2005 /2006 దాతలను సన్మానించడం జరిగింది ఈ య్మొక్క కార్యక్రమంలో గ్రామ యువకులు తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది



# రెండు బంగారు పతకాలు సాధించిన కొలిపాక భవాని




**కేసముద్రం, జులై 07పల్లె వెలుగు ):** కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన కొలిపాక భవాని తెలుగు లిటరేచర్ లో రెండు బంగారు పతకాలు సాధించినట్లు భవాని తండ్రి కొలిపాక వెంకన్న తెలిపారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో భవాని రెండు గోల్డ్ మెడల్స్ అందుకోగా, డిగ్రీ 2015 నుండి 2018 వరకు తెలుగు లిటరేచర్ విభాగంలో డిగ్రీ స్థాయిలో, 2019-21 సంవత్సరంలో ఎం.ఎ తెలుగు లిటరేచర్ లో గోల్డ్ మెడల్ సాధించింది. పేదరికంలో పుట్టి విద్యనే ఆయుధంగా చేసుకొని యూనివర్సిటీ స్థాయిలో రెండు గోల్డ్ మెడల్ సాధించిన సందరరేగా భవాని తల్లిదండ్రులు కొలిపాక వెంకన్న పద్మలు సంతోషం వ్యక్తం చేశారు. కేసముద్రం జడ్పిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన కొలిపాక భవాని ప్రస్తుతం ప్రభుత్వ గురుకుల తెలుగు జూనియర్ లెక్చరర్ గా సేవలందిస్తుంది. ఈ సందరరేగా భవాని మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని కోరారు.

## పద్మ శ్రీ మందకృష్ణ మాదిగకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి పల్లె వెలుగు 07:** మల్కాజిగిరి చౌరస్తాలో మల్కాజిగిరి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిరావే దినోత్సవం పద్మశ్రీ మందక ృష? మాదిగ పుట్టినరోజు సందరరేగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు.మందక ృష? మాదిగ పుట్టినరోజు సందరరేగా వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మందక ృష? నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.బడుగు బలహీన వర్గాల కోసం పేదల కోసం అనగా ఇలా వర్గాల కోసం అలుపులేని పోరాటం చేస్తున్న మందక ృష? మాదిగ పోరాటం వర్ధిల్లాలని తెలిపారు.మందక ృష? మాదిగ 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని న్యాయమైన డిమాండ్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వర్గీకరణ చేసిందని చెప్పారు. పేద వర్గాల గొంతుకగా ముందుకు వెళుతున్న మందక ృష? మాదిగ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ కేశపాగ,మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు మనోహర్,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వినయ్ మల్కాజిగిరి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ వివిధ అనుబంధ సంఘాల తాళ్లబస్తి,అయ్యన్నగర్, వసంతపూర్ కాలనీ,బిజెఆర్ నగర్ లకు సంబంధించిన నాయకులు,కార్యకర్తల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ వైపు ప్రేమ్ కుమార్ నాయకులు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్,జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్ సంతోష్ రాందాస్, రోహిత్ కుమార్, ఇస్తారి, నరేష్,శంకర్, పార్థసారథి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజు ను పరామర్శించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి..



**మల్కాజిగిరి పల్లె వెలుగు 07:** సీనియర్ పాత్రికేయులు, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజుకు ఇటీవల చెయ్యికి గాయమై శస్త్ర చికిత్రా అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం స్థానిక జర్నలిస్టులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందరరేగా మైనంపల్లి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏ సమస్య ఉన్న తను అండగా ఉంటానని బాలరాజుకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సంగమేశ్వర్, వెంకటేష్ ,మనోహర్,మహేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, గుండ నిరంజన్, పిట్టల శ్రీనివాస్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, మబ్బు, పార్థసారధి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ వివక్షనే

**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి..**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 07:** కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా మన రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఏప్రిల్ మే జూన్ నెలలకు గాను కేంద్రం ఐదు లక్షల టన్నులు ఏరియా కేటాయించగా అందులో కేవలం 3 లక్షల టన్నులు మాత్రమే ఇవ్వగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి అన్నారు.యూరియా ఎరువులు కేంద్ర ప్రభుత్వం పరిధిలో కాబట్టి ఇప్పటికైనా బిజెపి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డి రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్రంతో మాట్లాడి రాష్ట్రంపై వివక్ష వీడి రైతులకు సరిపడా యూరే అందించాలని లేనిపక్షంలో ప్రజా రైతు అగ్రహాన్ని గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని నిర్మల రెడ్డి అన్నారు,ఎరువుల కొరత కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఏర్పడిందని, దీని రాష్ట్ర ప్రభుత్వంపై ఉండదల్లే ప్రయత్నం చేస్తున్నారు,కానీ ప్రజలు ఎవరు నమ్మరని దీనిపై ఇప్పటికే రాష్ట్ర సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి లకు ఎన్నో సార్లు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండబడిన కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి...

## భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి.




**కేసముద్రం, జులై 07 పల్లె వెలుగు** సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం కార్యాలయంలో జల్లే జయరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయలేదన్నారు. భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ అభయ హస్తం క్రింద సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని, మహిళలకు నెలకు రూ.2500 లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. అర్హులైన దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం కింద సంవత్సరానికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పినా దాని ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. అర్హులైన వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్ల మంజూరు ఊసే లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచలేదని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల్లో గత 50 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులందరికీ తక్షణమే రాజీవ్ యువ వికాసాన్ని అమలు చేయాలని కోరారు. రైతులకు రెండు లక్షల పైగా ఉన్న పంట రుణాలను తక్షణమే మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, వేల్పుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సాయి బాలాజీ గ్రానైట్స్.

**ప్రజావాణి ఆన్ లైన్ లో ఫిర్యాదు**



**కేసముద్రం, జులై 07 పల్లె వెలుగు ):** కాట్రపల్లి గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సాయి బాలాజీ గ్రానైట్స్ అక్రమ మైనింగ్ గురించి సోమవారం గ్రామానికి చెందిన నలగొప్పుల హరీష్ ప్రజావాణి ఆన్ లైన్ లో పిర్యాదు చేశాడు. జిల్లా కలెక్టరేట్ అధికారులతో పాటు స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు గల కారణాలను వివరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సాయి బాలాజీ గ్రానైట్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, రాత్రి సమయంలో బాంబుల మూతతో గ్రామం దద్దరిల్లేలా చేస్తున్నారు. దీనివల్ల గ్రామానికి ఆనుకొని ఉండడంతో క్వారీ శబ్దాలకు భూమి కంపించడం వల్ల అనేక ఇండ్లకు గోడలు బీటలు వారుతున్నాయని, గుండె సంబంధిత రోగులు, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. అధిక లోడుతో వెళ్తున్న లారీల వల్ల రోడ్ల పరిస్థితి మరి అద్వానంగా మారు అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది. రోడ్లు గుంతల మయమై వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితి నెలకొందని, క్వారీ నుంచి వచ్చే బాంబులు రసాయనాలు నీటిలో కలవడం వల్ల నీరు కలుషితమై, నదీ జలాలు, పంట పొలాలు కలుషితమై చేపలు, ఇతర మూగజీవాలు ప్రాణాలు వదులుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామాన్ని ఆనుకొని ఉన్న గ్రానైట్ క్వారీనీ వెంటనే మూసివేయాలని విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ లో ఉన్న 8200వేల కోట్లస్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి.

**ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది**

**యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ.**




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 07:** పెండింగ్ లో ఉన్న 8200 కోట్లస్కాలర్ షిప్ రియంబర్స్ మెంట్ ని విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందరరేగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ.... రాష్ట్రంలో గత 10 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్ ,స్కాలర్ షిప్స్ 8200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పోరేట్,ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు లేని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.



**కేసముద్రం, జులై 07 పల్లె వెలుగు :** జాతీయ కార్మిక సంఘాలు జులై 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎఐటియుసి అనుబంధ సివిల్ సప్లై హమాలీ యూనియన్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందరరేగా మంద భాస్కర్, చొప్పరి శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. అనేక సంవత్సరాలు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం వలన కార్మికులు శ్రమ దోపిడికి గురవుతారనీ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్, రైల్వే, రక్షణ, భీమా తదితర రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ దేశ సంపదను సంపన్న వర్గాలకు అప్పగిస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం కార్మిక హక్కుల సాధన కోసం జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య, శ్రీను, నరముల యాకయ్య, రాజు, యాకయ్య, నగేష్, సాయి, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## ముఖ్య అతిథులుగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్.

**కేసముద్రం, జులై 07( పల్లె వెలుగు :** సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్, పూలే సెంటర్ లో ఎమ్మార్పీఎస్ ఆవిరావే దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్, ఎంఎస్పి జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ కుమార్, వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందరరేగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మాదిగ అని సగర్వంగా చెప్పుకునేలా చేయడమే కాకుండా, సబండ వర్గాలను ఒక్కతాటిపై నడిపించే విధంగా ముందడుగు వేసిన వ్యక్తి మందక ృష? మాదిగ అని, అన్ని వర్గాల ప్రజల అభివ ృద్ధికి, గుర్తింపుకు ఆయన దిక్సూచిగా మారాడని, ఆనాడు అంబేద్కర్ ఏ విధంగా ప్రజలకు హక్కులను కల్పించాడో అదేవిధంగా ఆయన వేసిన బాటలో తాను కూడా ప్రజలను చైతన్యపరిచే విధంగా మారిన గొప్ప వ్యక్తి మందక ృష? మాదిగ అని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు అరుణ్, నాయకులు శంకర్ లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఏ బి సి డి వర్గీకరణ కోసం ఏర్పడిన ఉద్యమం 30 సంవత్సరాలుగా అలుపెరగని ఉద్యమం చేసి గతంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తీసుకొచ్చి కేంద్రంలో ఉన్న బిజెపి వర్గీకరణ ఆమోదింప చేసేలా ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకున్న ఘనత మందక ృష? మాదిగది అని, ఆయన నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఉండబడిన ప్రతి మాదిగ బిడ్డ పోరాటం చేశారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమాలు చేసి వ ృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంచడంలో ప్రభుత్వాల పైన ఉద్యమాలు చేసి తెల్ల రేషన్ కార్డుదారులకు 4 కేజీలు ఉన్న బియ్యాన్ని 6 కేజీలకు పెంచడంలో, గుండె జబ్బుల బారిన పడిన పిల్లలకు పెద్దలకు ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించి రోగాన్ని నయం చేయించాలని ఉద్యమం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉన్నదని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, ప్రమోషన్ కావాలని ఉద్యమం చేసి సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉందని, ప్రజలందరూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో భాగమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ అంబేద్కర్ సెంటర్లో ఎంఎస్పీ జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ ఆవిష్కరించగా, పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగేందర్, మాజీ వార్డ్ సభ్యులు తుంపిల్ల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా



నాయకులు కొమ్ము రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, దండు శ్రీనివాస్. మిట్టగడుపుల బిక్షం, మిట్టగడుపల జలంధర్, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, గద్దల యాకస్వామి, మిట్టగడుపుల యాకయ్య, వీహెచ్పీఎస్ మండల నాయకులు మోడెం రవీందర్ గౌడ్, ఎండి మహబూబ్, వల్లందాస్ సుధాకర్, వలందాస్ సుదర్శన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జన్ను కట్టయ్య, గడిపల్లి యాకయ్య, ప్రభు జీవన్ పాస్టర్, వల్లందాస్ సుధాకర్ పాస్టర్, బజాజ్ షోరూం లింగరాజ్, కోరుకొండ పల్లి గ్రామ అధ్యక్షులు మాంకాల కరా?కర్ మాదిగ, సోమారపు వెంకటయ్య, ఏర్పుల మహేష్, కొండేటి కళాధర్, గుండేటి యాకయ్య, కొమ్ము ప్రభాకర్, పందుల ఎల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ పరామర్శ.



**కేసముద్రం, జులై 07 పల్లె వెలుగు ):** కేసముద్రం మండలంలోని బేరువాడ, కోరుకొండపల్లి గ్రామాలలో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ పరామర్శించారు. బేరువాడ గ్రామ బిఆర్ఎస్ నాయకులు గుండా ఆనంద్ స్వర్గస్థులవగా వారి ఇంటికి వెళ్లి ఆనంద్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. కోరుకొండపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు చామకూరి నర్సయ్య తల్లి అనారోగ్యంతో స్వర్గస్థులవగా సోమవారం పదవ రోజు సందర్భంగా వారి ఇంటికి వచ్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, మాజీ మండల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దండోరా జెండా అన్ని వర్గాలకు అండ

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ



**మల్కాజిగిరి పల్లె వెలుగు 07:** దండోరా జెండా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తెలిపారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిరావే దినోత్సవ, పద్మశ్రీ మందక ృష? మాదిగ పుట్టినరోజును పురస్కరించుకొని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీ వసంతపురి కాలనీలలో ఎమ్మార్పీఎస్ బస్తీ కమిటీలు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మణ్,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ఇంచార్జ్ శివ కుమార్ మాదిగలు హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందక ృష? మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించిన నుంచి అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన ఉద్యమించారని ఎస్సీ వర్గీకరణ కాకుండా ఆరోగ్యశ్రీ, రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు,వ ృద్ధులు విగతంతువుల పెన్షన్, ఒక్కరికి ఆరు కిలోల రేషన్ బియ్యం ఇలా అనేక సమస్యల పైన పోరాడి సాధించిన పెట్టిన ఘనత మందక ృష? మాదిగదని దండోరా జెండాని ప్రజలకు అండగా నిలిచిందని చెప్పారు.ఈ కార్యక్రమాలలో నాయకులు నర్సింగ్ రావు, నవీన్, అంబేద్కర్ సోషలు, రామచందర్, తలబస్తీ కమిటీ నాయకులు క ృష?, నరేష్,మనోహర్, రాజేష్, వసంతపురి కాలనీ రమేష్, మాదాసు ఆంజనేయులు, బాల నరసింహ, క ృషా? శ్రీను పాల్గొన్నారు.

## ములుగు బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించిన

# వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు

### ములుగులో తన సొంత రాజ్యాంగం ఉందని మంత్రి సీతక్క భ్రమిస్తున్నారు- కేటీఆర్

### కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించే పోలీసులు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది



**ములుగు జిల్లా బ్యూరో పల్లె వెలుగు ) జూలై 7 :** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలను ప్రశ్నించిన చుక్క రమేశ్ ఆత్మహత్యకు కారణమైన సీతక్క అనుచరులపై కేసు నమోదు చేయాలి–కేటీఆర్ డిమాండ్ చేశారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణ, లక్ష్మణ్ రావు, బడే నాగజ్యోతి, పాటు నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దౌర్జన్యాన్ని వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. మంత్రి సీతక్క అనుచరుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేశ్ మ ృతికి నిరసనగా బీఆర్ఎస్ చేస్తున్న శాంతియుత ఆందోళనను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం అని మండిపడ్డారు.

పోలీస్ యాక్ట్ పేరుతో బీఆర్ఎస్ శాంతియుత నిరసనను అడ్డుకున్న ములుగు పోలీసులు, కాంగ్రెస్ నేతల పర్యటనకు మాత్రం పర్మిషన్ ఇవ్వడం చూస్తుంటే కొంతమంది పోలీసులు ఆ పార్టీకి తొత్తుల్లాగా పనిచేస్తున్నారన్న సంగతి అర్థం అవుతుందన్నారు. నిన్న అర్ధరాత్రి నుంచే ములుగు నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాలపై దొంగల లెక్క విరుచుకుపడ్డ పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం ఏం పోలీసింగ్ అని కేటీఆర్ మండిపడ్డారు. ఎవరి ఆదేశాల మేరకు దౌర్జన్యంగా ఇళ్లలోకి దూరి 2 వేల మంది బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారో ములుగు పోలీసులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కొంతమంది పోలీసులకు న్యాయస్థానాల్లో చివాట్లు పడుతున్నా ఇంకా సోయి రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసులు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. ములుగు నియోజకవర్గంలో తన సొంత రాజ్యాంగం అమల్లో ఉందని భ్రమిస్తున్న మంత్రి సీతక్క, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఇసుక అక్రమ రవాణా పేరుతో సీతక్క చేస్తున్న ఇల్లీగల్ దందాల గురించి ములుగులో ఉన్న చిన్నా, పెద్దా అందరికి తెలిసిపోయిందన్నారు. ఫారెస్ట్ అధికారులను ముందటపెట్టి గిరిజనులపై చేయిస్తున్న దాష్టికాలను సీతక్క తక్షణం ఆపేయాలన్నారు కేటీఆర్. కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతో పాటు ఆ అన్యాయాన్ని ప్రశ్నించిన చుక్క రమేశ్ ను తన అనుచరులతో వేధించిన సీతక్క తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తాము వేసుకున్నది కాంగ్రెస్ కండువా కాదు, ఖాకీ యూనిఫాం అని ఇప్పటికైనా పోలీసులు గ్రహించి బుద్ధితెచ్చుకుని చుక్క రమేశ్ చావుకు కారణమైన సీతక్క అనుచరులపై కేసు నమోదుచేయాలన్నారు కేటీఆర్. లేకుంటే బీఆర్ఎస్ తరుపున పోరాటాన్ని మరింత ఉధ ృతం చేస్తామన్నారు. ములుగు జిల్లాలో సీతక్క చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది.



### ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతాం.

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 7 :** ప్రక ృతిని మనం కాపాడితే ప్రక ృతి మనల్ని కాపాడుతుందని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణము అంచనా విలువ రూ? 55.00 లక్షల పనులను, ఎన్ హెచ్ 163 చిన్నబోయినపల్లి నుండి పెద్ద వెంకటాపూర్ వరకు ఒక కోటి 60 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం, షాపల్లి గ్రామం లో 70 లక్షల నిధులతో అంతర్గత సి సి రోడ్డు నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి శంకుస్థాపన చేశారు. చిన్నబోయిన పల్లి నేషనల్ హైవే రోడ్డు మార్గంలో వనమహోత్సవం లో భాగంగా కలెక్టర్ తో కలసి మంత్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రక ృతిని మనం కాపాడితే ప్రక ృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బ ృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. దహలవారిగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు



చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ట్రైబల్ వెలేరే ఈ ఈ వీర భద్రం, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము

### లింగాల రమణారెడ్డి

### వెంకటాపురం మండల అధ్యక్షుడు

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 7 :** వెంకటాపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల అరచకాలు అక్రమాలు ప్రశ్నించే గొంతుకలపై దాడులకు నిరసనగా మరియు పాత్రికేయులపై భౌతిక దాడులకు నిరసనగా శాంతియుత వాతావరణం లో నిరసన కార్యక్రమాన్ని చేస్తుండగా వెంకటాపురం పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్టులు చేయడం బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణ రెడ్డి అని తెలిపారు. గాంధీ విగ్రహం వద్ద ప్రజా నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ములుగు నియోజకవర్గ



ఇన్చార్జ్ బడే నాగజ్యోతి గారిని మరియు కార్యకర్తలు నాయకులను పోలీసుల అక్రమంగా అరెస్టు చేసి వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూస్తే అంతకు రెట్టింపు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకము తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరాయి ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు గాని రాజీవ్ యువ వికాసం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే చెందుతున్నాయి పథకాలు అనేవి గ్రామసభలు నిర్వహించి అందులో పేదవారికి అందజేయాలి కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలో పెట్టకుండా ఇందిరమ్మ కమిటీ అనే ఒక కమిటీని వేసుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం పేర్లు నమోదు చేసుకొని నియంత పాలన కొనసాగిస్తున్నారు ఇదేమిటి అని ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై బోగస్ కేసులు నమోదు చేస్తూ హౌస్ అరెస్టు చేయటం సిగ్గుచేటు, అని అన్నారు

వెంకటాపురంలో అరెస్ట్ అయిన నేతలతో బడే నాగజ్యోతి గారు మాట్లాడారు.

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు.

**విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం.**

**లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు.**

**కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం.**

**జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం.**

**పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు.**

**గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు.**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జులై 7 :** నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివ ృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.

**ఈ సందరరేగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు** మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి క ృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల క ృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివ ృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివ ృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

**ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ** ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీరి?ంచుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com